నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 9, నవంబర్ 2023 | 16 పేజీలు





# అధ్యయనంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## ఎంజియు 3వ స్నాతకోత్సవంలో గవర్నర్ డా.తమిళిసై సౌందర రాజన్

నల్లగొండ ప్రభాతవార్త ప్రతినిధి: సవాళ్లను ఎదుర్కొంటూ అనునిత్యం అధ్యయనంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్.రామచంద్రం ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులకు పిహెచ్‌డి డిగ్రీలను , బంగారు పతకాలను అందించారు. కార్యక్రమానికి ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.



2లో...



# సిపిఎం ఒంటరి పోరు

- కాంగ్రెస్‌తో సిపిఐ ప్రయాణం
- నేడు భారీగా దాఖలు కానున్న నామినేషన్లు
- పొత్తుతో జనసేనాకు కేటాయించిన కోదాడ బిజెపి సీటు
- మూడు స్థానాల్లో తొలగని ఉత్కంఠ

ప్రభాతవార్త సూర్యాపేట: కాంగ్రెస్ పార్టీతో సిపిఎం పొత్తు కుదరకపోవడంతో ఎన్నికల్లో ఒంటరి పోరుకు పార్టీ సిద్ధమైంది. సిపిఎం అదిష్టానం అడిగిన సీట్లు ఇవ్వకపోవడంతో కాంగ్రెస్, సిపిఎం మధ్య పొత్తు బెడిసి కొట్టింది. కొంత కాలంగా చేసిన చర్చలు విజయవంతం కాకపోవడంతో సిపిఎంకు ఒంటరి పోరు తప్పలేదు. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాల్లో ఏడు స్థానాల్లో సిపిఎం పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. మిర్యాలగూడలో జూలకంటి రంగారెడ్డి, నకిరేకల్‌లో బొజ్జ చిన్నవెంకులు, భువనగిరిలో కొండమడుగు నర్సింహా, నల్లగొండ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మునుగోడులో దోనూరి నర్సిరెడ్డి, కోదాడలో మట్టిపల్లి సైదులు, హుజూర్‌నగర్‌లో మల్లు లక్ష్మి అభ్యర్థిత్వాలను ఖరారు చేయడంతో వారు ఎన్నికల రంగంలో నిలిచారు. మిగిలిన ఐదు స్థానాల్లో కూడా సిపిఎం ప్రకటిస్తుందా అనేది వేచి చూడాలి.

వివరాలు 2లో..

# వెలుగు సీసీ చీకటి వేధింపులు ..!

- మాట వినకుంటే మహిళా వీవోఏల జీతాలు కట్
- సక్రమంగా విధులు నిర్వహిస్తున్నా తప్పని మానసిక వేధింపులు
- కష్టానికి తగిన ప్రతిఫలం లేకున్నా కష్టపడుతున్నాం
- అయినా ఈ బాధలేంటని మహిళా వీవోఏల ఆవేదన

చింతపల్లి, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా వీవోఏలు తమను వెలుగు సీసీ మానసిక ఇబ్బందులకు గురిచేస్తూ వేధిస్తున్నాడని ఆరోపిస్తూ బుధవారం ప్రభాతవార్తకు తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. చింతపల్లి మండల వ్యాప్తంగా 45 మంది వీవోఏలకు గాను 37 మంది మహిళా వీవోఏలుగా విధులు నిర్వహిస్తున్నామని, తామంతా తమ విధులు సక్రమంగా నిర్వహిస్తూ ప్రతినెల వర్క్‌డౌన్ రిపోర్ట్ మండల కార్యాలయంలో అందజేసినప్పటికి నసర్లపల్లి వెలుగు సీసీ అధికారి నా మాట వినకుంటే మీ జీతాలు ఎలా వస్తాయో చూస్తానంటూ బెదిరిస్తూ, మహిళలు అని కూడా చూడకుండా అసభ్య పదజాలంతో చులకనగా మాట్లాడుతూ మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.



2లో..

# అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద నిఘా పెంచాలి

## కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఎస్‌పి అపూర్వరావు



16

# సిపిఎం ఒంటరి పోరు

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఎం పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో ముందుగా అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల ప్రచారం ప్రారంభించింది. తమసత్తా చాటేందుకు ఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేయనున్నారు. ఇదిలా ఉండగా సిపిఎం మెనిఫెస్టోను కూడా ప్రకటించింది. మెనిఫెస్టోలో ప్రకటించిన హామీలను ఎన్నికల్లో ప్రజలకు వివరించనున్నారు. కాగా సిపిఐ మాత్రం కాంగ్రెస్‌తోనే ప్రయాణం చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. సిపిఐకి కొత్తగూడెం స్థానాన్ని కేటాయించి ఎన్నికల తరువాత రెండు ఎమ్మెల్సీలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇవ్వడంతో ఆరెండు పార్టీల మధ్య పొత్తు కుదిరింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో సిపిఐ పార్టీ శ్రేణులు అభ్యర్థులకు మద్దతు తెలపడంతో ప్రచారంలోకి దిగారు. అందరికంటే ముందుగా బిఆర్ఎస్ 12మంది అభ్యర్థులను ప్రకటించడంతో ఒక పర్యాయం ప్రచారం కూడా పూర్తిగావించారు. రెండవ సారి ప్రచారం బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకవైపు మెనిఫెస్టోను, బిఆర్ఎస్ ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపి కోదాడ టిక్కెట్‌ను జనసేనాకు కేటాయించింది. బిజెపి, జనసేనా మధ్య రాష్ట్రంలో 8సీట్లు ఇచ్చేందుకు పొత్తు కుదరడంతో కోదాడ జనసేనా అభ్యర్థిగా మేకల సతీష్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. నేడు జనసేనా అభ్యర్థి నామినేషన్ వేయనున్నారు. కొంతకాలంగా పలువురు బిజెపి అభ్యర్థులు కోదాడ టిక్కెట్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పొత్తులో జనసేనాకు కేటాయించడంతో ఆశావాహులు తీవ్ర నిరాశకు గురైయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జనసేనాకు ఒకే స్థానాన్ని బిజెపి కేటాయించింది. మిగిలిన స్థానాల్లో బిజెపి అభ్యర్థులను రంగంలోకి నిలిపింది. అధికారంలోకి వస్తే బిసినే సిఎం చేస్తానని డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ బిజెపి అభ్యర్థులు ప్రచారం కొనసాగించారు. నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా నామినేషన్లు దాఖలు కానున్నాయి. కోదాడలో నల్లమాద పద్మావతిరెడ్డి, హుజూర్‌నగర్ నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు సూర్యాపేటలో బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో పాటు వివిధ నియోజకవర్గాల్లో భారీగా నామినేషన్లు వేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కోదాడ, హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు వేసే నామినేషన్ కార్యక్రమాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. భారీగా ర్యాలీలు చేపట్టి పెద్దఎత్తున నామినేషన్లు వేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ ఇప్పటి వరకు 9నియోజకవర్గాల్లో మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. మరో మూడు నియోజకవర్గాలు పెండింగ్‌లో ఉండటంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. మిర్యాలగూడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఇంతవరకు ప్రకటించక పోవడంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. రెండు రోజులు మాత్రమే నామినేషన్లకు గడువు ఉండటంతో అభ్యర్థులను ఎప్పుడు ప్రకటిస్తారనే సందేహం ఆశావాహుల్లో నెలకొంది. ఈ పార్టీకి అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండగా జాప్యం చేస్తుండటంతో పరిస్థితులను పరిశీక్షిస్తున్నారు. మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఏది ఎమైనప్పటికి వివిధ పార్టీల అభ్యర్థులను ప్రకటించడంతో నామినేషన్ల గడువు మరో రెండు రోజులు ఉండటంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతుండటంతో పాటు వేడెక్కుతున్నాయి. ఈనెల 10న నామినేషన్ గడువు ముగుస్తున్నందున అభ్యర్థులు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయనున్నారు.

## అధ్యయనంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### ఎంజియు 3వ స్నాతకోత్సవంలో గవర్నర్ డా.తమిళిసై సౌందర రాజన్



మొదటి పేజీ తరువాయి

గత విద్యా సంవత్సరాల్లో విశ్వ విద్యాలయంలో నిర్వహించిన అభివృద్ధి సాధించిన విజయాలను వివరించారు. 2018-19, 2019-20, 2020-21 విద్యా సంవత్సరాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డిగ్రీలను అందించారు. మొత్తం 17మంది విద్యార్థులు డాక్టరేట్ పట్టాను, 40మంది విద్యార్థులు బంగారు పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందర రాజన్ ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. స్వామి వివేకానంద జ్ఞానాన్ని ఉద్ఘాటించారు. నిజమైన విద్యలో జ్ఞాన సముపార్జన మాత్రమే కాకుండా ఒక వ్యక్తి గుణాన్ని పెంపొందించడం, ఆధ్యాత్మిక వృద్ధిని కూడా పొందిస్తుందన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రాణించాలని ఉన్నత విద్యను సమాజానికి అనుగుణంగా పోటీని పెంపొందించడంపై దృష్టిసారించి అత్యుత్తమ సంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, కృషి తిరుగులేని విలువను నొక్కి చెబుతూ వారి విద్యా ప్రయాణంలో పట్టుదలతో ఉండాలని ఆమె కోరారు. విద్యార్థులు వారి ఆసక్తులను అన్వేషించమని, శ్రేష్ఠత కోసం కృషి చేయాలని ఉన్నత విద్య రోజువారి అభ్యాసాల నిర్మూలనకు సహకరించాలని ప్రోత్సహించారు. నల్లగొండ జిల్లాలో బలమైన ఉనికిని కలిగి ఉన్న స్వావలంబనకు ప్రతీక అయిన ఖాదీని ప్రోత్సహించడం ప్రాముఖ్యత కూడా ఎత్తి చూపారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో సానుకూలతను కొనసాగించాలని వారి ఆశయాలను ఎల్లప్పుడు సాధించాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. మహాత్మాగాంధీ యునివర్సిటీ 3వ స్నాతకోత్సవం ఒక ముఖ్యమైన సందర్భం, విద్యార్థులు హాజరైనవారు తమ ప్రయాణాలను కొత్త ఉద్దేశ్యంతో విద్య సామాజిక అభివృద్ధి ఆదర్శాల పట్ల నిబద్ధతతో ప్రారంభించడానికి ప్రేరేపించారు. ఉస్మానియా యునివర్సిటి మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎస్.రామచంద్రం మాట్లాడుతూ విద్య పరివర్తన శక్తిని సాధికారత సాధనంగా పేదరికం, ఉపాంతీకరణ హోమం విద్యలో పేద భాగసా మ్యం వంటి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. మరింత నాగరికత నైతిక స్పృహతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో విద్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు తమ కెరీర్‌లో రాణించడానికి కృషి చేయాలన్నారు. ఆర్థిక వృద్ధి శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగవంతమైన పురోగమనాల సందర్భంలో విమర్శనాత్మక ఆలోచన, ఆవిష్కరణ సామాజిక అసమానతలను పరిష్కరించడంలో విద్య పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్, పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య లక్ష్మీకాంత రాథోడ్, ఎంఎల్‌సి శ్రీ నర్సిరెడ్డి, ఎంజియు పూర్వ రిజిస్ట్రార్లు ఆచార్య కట్ట ముత్యంరెడ్డి, ఆచార్య ఎం.యాదగిరి, ఆచార్య తుమ్మ కృష్ణారావు, పాలకమండలి సభ్యులు డా.ఆకుల రవి, డా.కొప్పుల అంజిరెడ్డి, డా.కె.శ్రీదేవి, డా.కోయ కోటేశ్వర్‌రావు, బోయపల్లి కృష్ణారెడ్డి, శ్రీ సవేందర్‌కుమార్, డా.సూర్యానారాయణరెడ్డి, శ్రీ సోమ రమేష్, గోలి అమరేందర్‌రెడ్డి, వై ప్రశాంతి, ప్రిన్సిపాల్ డా.అన్నపూర్ణ, డా.రేఖ, మద్దిలేటి ప్రేమ్‌సాగర్,ఉపేందర్‌రెడ్డి, ఆధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎస్‌పి నల్లగొండ నియోజకవర్గం అభ్యర్థిగా కోమటిరెడ్డి సాయితేజరెడ్డి

### యువత ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం పోరాడుతా

**నల్లగొండ అర్బన్, నవంబర్ 08, (ప్రభాతవార్త):** నల్లగొండ నియోజకవర్గ బిఎస్‌పి పార్టీ అభ్యర్థిగా పట్టణానికి చెందిన డాక్టర్ కోమటిరెడ్డి సాయితేజరెడ్డి బిఎస్‌పి రాష్ట్ర కన్వీనర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. బుధవారం స్థానిక బిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సాయితేజరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గ అభ్యర్థిగా తనను ప్రవీణ్‌కుమార్ ప్రకటించి బిఫామ్ అందజేశారని తాను ఈనెల 10వతేదిన నామినేషన్లను దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని గెలిచిన ఎమ్మెల్యేలు కూడా నల్లగొండను పట్టించుకోకుండా మళ్ళీ ఓట్లు అడుగుతూ గ్యారంటీలు ప్యాకేజీలు అంటూ రోడ్డు మోరీలు అభివృద్ధి చేస్తామంటూ ఓట్లు అడుగుతున్నారు. కానీ యువత గురించి ఉపాధి గురించి ఉద్యోగ అవకాశాలు గురించి మాట్లాడకుండా అన్ని ఉచితంగా ఇస్తామని ప్రజలను సోమరిపోతులుగా చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.తనను గెలిపిస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించాలని యువతకు అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపెడతానని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. ప్రధాన పార్టీలకు ధీటుగా



ప్రచారం నిర్వహిస్తామని బిఎస్‌పి అంటే ఎంటో చూపెడుతామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి నర్రా నిర్మల, చాంద్‌పాషా, పెరిక అభిలాష్, వినోద్‌వారి, బొజ్జనరసింహ, కొండ నరేందర్,పీరపాక లింగస్వామి, నవీన్,సైదులు, రహీం, మందోదరి,చింత శివరామకృష్ణ, ఒంటపాక యాదగిరి,భాను, అభినవ్, సాయికుమార్, దున్న లింగస్వామి, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలి



చిట్యాల రూరల్, నవంబర్ 08, (ప్రభాతవార్త): బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఆపార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పలువురు నాయకులు కోరారు.చిట్యాల మండలంలో గుండ్రాంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎన్నికల మెనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి చిరుమర్తిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి జరిగిందని ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 50ఏండ్ల పాలనలో కాంగ్రెస్‌పార్టీ చేసిందేమి లేదని విమర్శించారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీఅధికారంలోకి వస్తే గ్యాస్ రూ,. 400 అందిస్తామని రేషన్‌కార్డు ఉన్నవారికి సన్నబియ్యం పంపిణీచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మారగోని శివశంకర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ కిష్టయ్య,రత్నం నర్సింహ్మా, చెరుకుమధుసూదన్‌గౌడ్, కోయగూర నర్సింహ్మా, బుస్సు వరప్రసాద్, బొడిగె సాయికుమార్, మహ్మద్ వాజీద్, అన్నెబోయిన వెంకటేశం, కుంభం భాషయ్య, బొడిగె రవీందర్, నమ్ముల అనిల్, బొడిగె ప్రభాకర్, రాచకొండ అయిలయ్య, చెరుకుపల్లి సాయిలు,జవాజి శేఖర్, మహ్మద్ గాలిబ్, వలిగొండ నరేష్, బొబ్బల చంద్రారెడ్డి, గాదరి విష్ణు, మిద్దెల వెంకటేశం, మునగాల శంకరాచారి, సీమ రాములు, పంతంగి ప్రణయ్, పవన్,రాచకొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సీసీ చీకటి వేధింపులు ..!

మొదటి పేజీ తరువాయి

దీనికి నిదర్శనం మండలంలో ప్రతి వీవోఏకు జీతాలు వచ్చినప్పటికి నసర్లపల్లి క్లస్టర్‌కు చెందిన ఏడుగురిలో ఆరుగురు మహిళల వీవోఏలకు గ్రేడింగ్ పేరుతో జీతాలతో కోత విధించడమేనన్నారు. అయితే గత రెండేళ్ళుగా ఈ క్లస్టర్‌లో పనిచేసే తమకు పనికి తగ్గ వేతనం రాకున్నా కష్టపడి పనిచేస్తున్నామని, అయినా నసర్లపల్లి క్లస్టర్ వెలుగు సీసీ సూటిపోటి మాటలతో తమను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. 45 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వీవోఏల సమ్మెలో నసర్లపల్లి క్లస్టర్ పరిధి వీవోఏలు పాల్గొనడం జరిగిందని, తదనంతరం ప్రభుత్వ హామీతో విధుల్లో చేరామని, అన్ని రోజులకు సంబంధించిన వర్క్‌డౌన్ రిపోర్ట్ రాసి ఇవ్వాలని మండల అధికారులు కోరగా, వర్క్‌డౌన్ రిపోర్ట్ రాసి ఇచ్చినప్పటికి మండలంలోని ప్రతి క్లస్టర్ వీవోఏలకు వేతనాలు వచ్చినప్పటికి, నసర్లపల్లి క్లస్టర్ సంబంధించి వీవోఏల వేతనాలు క్లస్టర్ సీసీ కావాలనే కోత విధించి గ్రేడింగ్ పేరుతో మహిళలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. మండల అధికారికి ఫిర్యాదు చేస్తే ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఈ విషయంపై పీడీ, కలెక్టర్‌కు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ అధికారిపై చర్యలు తీసుకుని ఎటువంటి కోతలు లేకుండా వేతనాలు అందజేయాలని కోరారు.

# హామీలను అమలుపరచడంలో బీఆర్ఎస్ విఫలం

ః కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 8ః**

హామీలను అమలుపరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పోషం రాజశేఖర్, పలువురు, పెద్దవూర మండలం నాయనివానికుంట గ్రామ ఉపసర్పంచ్ వాసికర్ల వినయ్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్, బీజేపీలను వీడి కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్లాని నమ్మితే మళ్లీ గోసపడతారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌నాయక్, మలిగిరెడ్డి లింగారెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బూడిద స్వాతి, అలుగుల శ్రీనివాస్‌రెడ్డి, పల్లే శ్రీనివాస్‌రెడ్డి, సాజిద్, ఉడుతూరి కోటిరెడ్డి, బూడిద ఏసు, కనకరాజు కొండలు, ఉడుతూరి భాస్కర్‌రెడ్డి, కృష్ణమాచారి, పూల అంజయ్య, సాంబయ్య, అగ్గి రాములు, కనకరాజు శ్రీనివాస్, అలుగుల శివారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జైవీర్‌కు వినతి పత్రం అందజేసిన నిరుద్యోగులుః

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ బస్సుయాత్ర బుధవారం హాలియాలో సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిఇ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా యాసం ప్రదీప్, గిరి టీం వారు నిరుద్యోగ యువతను ఏవిధంగా మోసం చేస్తుందో నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛదంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నా మన్నారు. అదే విధంగా నిరుద్యోగం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలు తెలియజేసి భవిష్యత్‌లో నిరుద్యోగుల తరుపున పోరాటం చేయాలని వినతి పత్రం అందజేశారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

**రామన్నపేట, నవంబరు8 (ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మాజీ ఉపసర్పంచి ఆముద లక్ష్మణ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ రాఘవుల అనంతకుమార్ (కన్నయ్య) బుదవారం బిఆరెస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిక నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ వేముల వీరేశం గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. వారి వెంట ఎం.పి.టి.సి ఎం.డి రేహాన్, నాయకులు ఎం.డి అక్రం, గోదాసు పృధ్వీరాజ్, గోదాసు భాస్కర్ తదితరులు ఉన్నారు.

# బీజేపీని అదరించాలి

ః కంకణాల నివేదితరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 8ః**

తెలంగాణ రాష్ట్రంలో మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పరిచిందని, అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేసిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కంకణాల నివేదితరెడ్డి అన్నారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బైరబోయిన శంకర్ అధ్వర్యంలో బుధవారం అనుముల మండలం హజారీగూడెం, నాయుడు పాలెం కొట్టాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కరోన వ్యాక్సిన్ ద్వారా ప్రజలను కాపాడిందని, హైవేల నిధులు ద్వారా రోడ్లు బాగుపడ్డాయని, గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందని, వీటితో పాటు అనేక సంక్షేమ పథకాలను కొనసాగించిందని ప్రజలుచైత్యవంతంగా అలోచన చేసి బీజేపీని అదరించాలని కోరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలను కొనసాగిస్తున్నాయని నియోజకవర్గం వెనుకబడడానికి



అరెండు పార్టీలే కారణమన్నారు. అంతకు ముందు నివేదితరెడ్డికి అయా గ్రామాల్లో కోలాటాలు, డప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రాదోడ్, మల్లీఖార్జున్, నంద్యాల ప్రవీణ్, శిరీష, స్వాతి, పందిరి అనంద్, చందునాయక్, దుబ్బ ప్రశాంత్, అరిమళ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారమే బిఎస్‌పి లక్ష్యం : అందోజు


**చౌటుప్పల్, నవంబర్ 8 (ప్రభాతవార్త**



బహుజన రాజ్య స్థాపనే లక్ష్యంగా బిఎస్‌పి నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి అందోజు శంకరాచారి అన్నారు. మల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో బుధవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడులో ప్రతి ఎన్నికల్లో అగ్రవర్ణాల నాయకులకే టికెట్లు కేటాయించారని, బహుజన రాజ్య స్థాపన కోసం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బిసి బిడ్డకు మునుగోడు టికెట్ కేటాయించారన్నారు. తనను ఆదరించి గెలిపిస్తే బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. అనంతరం తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు లింగస్వామితో పాటు పెద్ద సంఖ్యలో బిఎస్‌పి కార్యకర్తలు తదితరులున్నారు.

# ముమ్మరంగా ఇంటింటికి కేసీఆర్ బరోసాపై విస్తృత ప్రచారం

**చౌటుప్పల్, నవంబర్ 8 (ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 30,34వ పోలింగ్ బూత్ స్థాయిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 11వ వార్డులో బిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తూ కేసిఆర్ బరోసా పథకాలను ప్రజలకు వివరించారు. సిఎం కేసిఆర్ నాయకత్వం లోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మరోసారి కూసుకుంట్లకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, బిఆర్ఎస్ నాయకులు గోశిక నర్సింహా, సుర్వి బాలరాజు, చాంద్‌పాషా, మలిగె బాలక్రిష్ణ, ఖదీర్, బడుగు నర్సింహా, ఎండి.అజిబాబా, గణమోని జానీ యాదవ్ తదితరులున్నారు.

# ఏడు ప్రైవేటు స్కూల్ బస్సులు సీజ్

**చౌటుప్పల్, నవంబర్ 8 (ప్రభాతవార్త**



అనుమతులు లేకుండా పాఠశాలలకు బస్సులను పడపడం నేరమని జిల్లా రవాణా శాఖ అధికారి వై.సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం పట్టణంలో మెరుపు దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా నడుతుపుతున్న ట్రినిటి స్కూల్‌కు చెందిన 2 బస్సులు, క్రిష్ణవేణి, సక్సెస్, గ్రీన్‌గ్రో, అన్నా మెమోరియల్, సాన్ జాన్ స్కూల్‌లకు చెందిన ఒక్కో బస్సు చొప్పున 7 బస్సులను గుర్తించి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

# జిల్లా పశుగణాభివృద్ధి అధికారి సందర్శన

**కట్టంగూర్, నవంబర్ 8, ప్రభాతవార్త**జిల్లా పశుగణాభివృద్ధీ సంస్థ కార్యనిర్వహణాధికారి నల్లగొండ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం మండలంలోని ఎరసానిగూడెంలో ఇంటింటికి తిరిగి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోపాలమిత్ర పని తీరుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లు ఇళ్లు తిరిగి జాతీయ కృత్రిమ గర్భధారణ పథకం ద్వారా పుట్టిన లేగదూలను పరిశీలించి దూడ పుట్టిన పది పదిహేను రోజుల వ్యవధిలో నట్టల నివారణ మందు త్రాగించాలని రైతులకు సూచించారు.అదేవిధంగా పాడి పశువులు ఈనిన మూడు నెలల సమయంలో పశువులను తిరిగి కట్టించాలని, ప్రభుత్వం తరుపున పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే టీకాలు క్రమం తప్పకుండా పశువుల పశువులకు వేయించాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం రైతులకు ప్రభుత్వం పాడి పశువులు యదకు వచ్చినప్పుడు ఆడదూడ పుట్టె విధంగా 675రూపాయలకు ఒక్క కృత్రిమ గర్భధారణ చేసే అవకాశం గోపాలమిత్ర సేవల ద్వారా ప్రభుత్వం అందిస్తుంది కావున రైతులు వినియోగించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో అన్ని ఆడదూడలు పుట్టి అధిక పాల దిగుబడి దోహత పడాలి అని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎడ్ల శేఖర్‌రెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ యాపాల శ్రీనివాస్‌టెడ్డి, సిలిగిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నర్సిరెడ్డి, మారయ్య, సూపర్ వైజర్ శ్రీనివాస్, గోపాలమిత్ర చెరుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్రకో-ఆర్డినేటర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

**సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 8 (ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన దోడ శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి నియమాక పత్రాన్ని బుధవారం అందజేశారు. కాగా తన నియామకం తనపై మరింత భారం పెరిగిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.



# మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలి




*నడిగూడెం, నవంబర్ 8 ప్రభాతవార్త:*

స్థానిక సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం నల్లగొండ ప్రాంతీయ సమన్వయ అధికారిణి( ఆర్‌సిఓ) హెచ్.అరుణకుమారి తనిఖీ చేశారు. డైనింగ్‌హాల్, డార్మెటరీ, కూరగాయలు, పాఠశాల పరిస రాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఇంటర్మీడియట్‌లో ప్రథమ శ్రేణిలో 80శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా చూడాలన్నారు. ఎంసెట్ కూడా మంచి ర్యాంకులు సాధించి ఇంజనీరింగ్ సీట్లు ఎక్కువ మంది విద్యార్థులు పొందేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా నీట్‌లో కూడా ఎక్కువ సీట్లు పొందేలా కృషి చేయాలన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలని, 10జిపిఏ ఎక్కువ మంది విద్యార్థులకు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎస్‌ఏ-1లో విద్యార్థులు సాధించిన మార్కులపై సబ్జెక్టుల వారీగా ఆమె సమీక్ష చేశారు. శీతాకాలం ప్రవేశించినందున విద్యార్థులు ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హౌజ్ పేరెంట్స్ ఎప్పటికప్పుడూ విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలించాలని సూచించారు. అకాడమిక్‌కు సంబందించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్.ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసంత, ఏ.రేణుక, సీనియర్ లెక్చరర్స్ ఎ.వెంకటేశ్వర్లు, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు రానున్నాయి

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీలో చేరిన అందరికీ సముచిత స్థానం ఉంటుందని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందుద్రావులు అన్నారు. పట్టణ పరిధిలోని తుమ్మర బండపాలెం బిఆర్ఎస్ పార్టీ 4వ వార్డు కౌన్సిలర్, మాజీ సర్పంచ్ సామినేని ప్రమీల రమేష్, 3 వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ ఉత్తమ్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందరావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నియంతృత్వ విధానాలకు విసిగిపోయి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అల్ప బుద్ధి వారికి అధికారం ఇస్తే మంచివారిని పక్కకు పంపుతారు అని వేమన గతంఒలనే చెప్పారని, గతంలో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యేల మీద అవినీతి మరకలేదు కానీ ఒక్కసారి ఎమ్మెల్యే అయి నియోజకవర్గం మొత్తం దోచుకున్నాడని, గ్రామాలకు పట్టణాలకు మండలాలకు విశేష సేవలు అందించిన సామినేని ప్రమీల రమేష్, నరేష్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 75 స్థానాలతో అధికారంలోకి వస్తుందని, తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రానున్నాయి అన్నారు. ఎమ్మెల్యే పద్మావతిని గెలిపించిన వారం రోజులలో కోదాడలో వంద పడకల హాస్పిటల్ చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి మాట్లాడుతూ.. ఈనెల 10 సాయంత్రం కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రోడ్ షో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో కోదాడలో నిర్వహిస్తున్నాము కావున పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రవర్తన చాలా దుర్మార్గం గా ప్రమాదకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు, ముత్త వరపు పాండురంగారావు, సిహెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, తొండపు సతీష్, బుర్ర సుధారాణి, పల్లారెడ్డి, కనగాల రాధాకృష్ణ, నన్నే సాహెబు, వంగూరి ఏసు పాదం, షేక్ జానీ, డేగ శ్రీధర్, డేగ కొండయ్య, గరినే కోటేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, బాణాల నాగరాజు, వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీఈపలు, కౌన్సిలర్లు, సర్పంచలు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం మల్లయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలవాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

*మునగాల, ప్రభాతవార్త:*



కలకోవ గ్రామంలో,నారాయణగూడెం, కృష్ణనగర్, మాదవరం, తాడ్వాయి, వెంకటరాంపురం, విజయరాగపురం, గణపవరం తదితర గ్రామాల్లో వివిధ దేవాలయాల్లో బుధవారం కోదాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా అధిక మెజారిటీతో గెలవాలని గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కనకదుర్గమ్మ అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గంలో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న నాయకుడు మల్లయ్య యాదవ్ బంపర్ మెజారిటీతో గెలుస్తాడని తెలియజేశారు. ఎన్ని శక్తులు ఎదురైనా మల్లయ్య యాదవ్ గెలుపు ఆపడం ఎవరి తరం కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గన్నా నరసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు, ఎంపీటీసీ గన్న భవాని నరసింహారావు, వార్డు మెంబర్‌లు, కోఆప్షన్ సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్, సింగిల్ విండో డైరెక్టర్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ ప్రజానీకంతో బిఎస్‌పి శ్రేణుల మధ్య నామినేషన్ వేసిన మేడి ప్రియదర్శిని

*కేతేపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త:*



బహుజన సమాజ్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని నకిరేకల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం అక్కడి నుండి భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆమె ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జిగా ఉంటూ ప్రతి ఒక్కప్రజా సమస్యలపై ప్రజల మద్దతుగా ఉంటూ పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి పల్లె పల్లెకు తిరుగుతూ ఉంటే ప్రజలు ఏనుగు గుర్తుకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు వర్గ పోరు తప్ప ప్రజాసమస్యలపైన పట్టించుకోలేదు. రాజ్యాంగమే మెనిఫెస్టో ఉండే విధంగా బహుజన సమాజ్ పార్టీ విద్యా, వైద్యం, ఉపాది ఉండే విధంగా కృషి చేస్తాను. ఒకసారి ఏనుగు గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహ్మా యాదవ్, వివిధ మండల అధ్యక్షులు మండల కమిటీలు బూత్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లో చేరిక

*నడిగూడెం, నవంబర్ 8 ప్రభాతవార్త:*



మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన 120మంది బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి కోదాడ మాజీ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. సిరిపురం గ్రామాల్లో కూడా కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుతుకూరి వెంకట్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, గడ్డం మల్లేష్‌యాదవ్, దేవబత్తిని రమేష్‌ప్రసాద్, నాగవరపు రాము, బానాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ మండలాధ్యక్షుడు నేలమర్రి శ్యామ్ కూడా పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎంతో మంది స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*నడిగూడెం, నవంబర్ 8 ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన చిలుకూరు శ్రీనివాసచారి ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు దాతలు ముందుకు వచ్చి బుధవారం రూ.19వేల ఆర్థిక సహాయం అందించారు. నడిగూడెం ఉద్యోగుల తరపున ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్నెం నిరంజన్‌రెడ్డి, విఎల్ఎన్.చారి, అక్షపతి, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ సహ పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయి.బుధవారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఉగ్గేపల్లి ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజి శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూకల శంకర్, చెర్వుగట్టు దేవాలయ మాజి ధర్మకర్త గడ్డం పశుపతి, గొల్ల సంఘం చైర్మన్ పల్లగొర్ల లింగయ్య , పెద్దగొల్ల మేడబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

చింతపల్లి, ప్రభాతవార్త :



చింతపల్లి మండలం పరిధిలో గల కుర్మేదు ఎక్స్ రోడ్డు వద్ద ఎంపీటీసీ శ్వేతా శ్రీశైలంగౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు అండెకార్ అశోక్‌ల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్స వానికి ముఖ్య అతి ధులుగా దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ నాయక్ హాజరై ప్రారంభించారు. రాష్ట్రంలో కేసిఆర్ పాలనను ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారన్నారు. కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, పెన్షన్‌లు, మొదలగు పథకాలతో ప్రజలకు దగ్గరయ్యారని అన్నారు. అదేవిధంగా 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ గూటికి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు బిల్యానాయక్, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి క్రిష్ణారెడ్డి, అండెకార్ వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

దేవరకొండ,8నవంబర్,ప్రభాతవార్త :



దేవరకొండ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ పోటీలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేవరకొండ విద్యార్థులు వి. పూజ అండర్ 17 డిస్కస్ త్రో విభాగంలో గోల్డ్ మెడల్ , ఆర్.చరణ్ అండర్ 14 డిస్కస్ త్రో విభాగంలో సిల్వర్ మెడల్ గెలుపొందారు. వీరు త్వరలో జరగబోయు మూడు జిల్లాల జోనల్ స్థాయిలో సెలక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పిఈటి ఉపాధ్యాయులు రజిత, రామ్ చందర్‌లను పాఠశాల కరస్పాండెంట్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్,ఉపాధ్యాయులు అభినందించారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న వెంకట్‌నాయక్ తండా బిఆర్ఎస్ నాయకులు

చందంపేట,8నవంబర్,ప్రభాతవార్త :



చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలోని వెంకట్‌నాయక్ తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు సుమారు 50 కుటుంబాలు బుధవారం వద్యా దేవేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని అన్నారు. అప్రమత్తంగాద ఉంటూ అధికార పార్టీ నాయకుల అనైతిక చర్యలను ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో సబావట్ రాజేష్, సూర్య,లక్పతి, సైదులు, హనుమంతు, శంకర్‌నాయక్,రాకేష్ నాయక్, భాషా నాయక్,శ్రీను, రమేష్,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## నోముల భగత్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

గుర్రంపోడ్, నవంబర్ 08, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలంలోని నడికూడ గ్రామంలో రాబోయే ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడం కోసం కార్యకర్తలంతా సైనికులుగా పనిచేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి కార్య కర్తపై ఉందని జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని నడికుడ గ్రామ పంచాయతీలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించడం జరిగిందని మోసపూరిత వాగ్దానాలతో అధికారానికి రావడానికి ప్రయత్నిస్తున్న పార్టీలను ఓడించి టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి మరోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను రాష్ట్రములో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను రూపొందించుకొని పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రతి కార్యకర్త సంక్షేమ పథకాలను గడప గడపకు ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు రవీందర్ సాయల మండల నాయకులు మేకల వెంకట్‌రెడ్డి,పోలేని ముత్యాలు, ధైద శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే బిఎస్‌పి లక్ష్యం

బిఎస్‌పి అభ్యర్థి మేడి ప్రియదర్శిని



**చిట్యాల రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవసరమైన ప్రతి ఒక్కరికి ఉచితంగా విద్య, వైద్యం అందించడమే బిఎస్‌పి లక్ష్యమని ఆపార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం,సుంకెనపల్లి గ్రామాలలో బుధవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ బిఎస్‌పి మెనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు. బిఎస్‌పి అధికారంలోకి వస్తే ఐదేళ్ళలో పది లక్షల ఉద్యోగాలు, ప్రతి మండలానికి ఇంటర్నేషనలన పాఠశాల, ఏడాదికి 100మందికి విదేశీ విద్యకు అవకాశం, 150రోజులకు ఉపాధి హామీ పనులతోపాటు రూ.350 దినసరి కూలీ,ఉచిత రవాణా, భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఎకరం, రూ. 15లక్షలతో ఆరోగ్య భీమా అందిస్తామన్నారు. ఇల్లు లేనివారికి 550 గజాల స్థలంతో పాటు ఇల్లు కట్టుకునే వారికి రూ. 6లక్షలు సాయం అంద జేయునున్నట్లు వివరించారు. ఈనెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ చేరికల కమిటి కన్వీనర్ మునుగోటి సత్తయ్య, మండల అధ్యక్షులు జోగు శేఖర్, యోగి, కృష్ణ, మల్లేష్, మహేష్,నాయకులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే కట్టంగూర్ అభివృద్ధి సాధ్యం

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ

**కట్టంగూర్, నవంబర్ 8, ప్రభాతవార్త** బిఆర్ఎస్ అభ్యర్థి,నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపుతోనే కట్టంగూర్ అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఇందిరమ్మకాలనీ, పద్మశాలికాలనీలలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపు కోరుతూ ఇంటింటికి తిరిగి పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, పట్టణశాఖ ఇన్‌చార్జి పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, మండల నాయకులు, యూత్ నాయకులు,వార్డ్ మెంబర్స్, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైతుకు మద్దతు ధర రూ.3వేలు ఇవ్వాలి

సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు

కేతేపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త:



రైతుకు మద్దతు ధర రూ.3వేలు ఇవ్వాలని నకిరేకల్ నియోజకవర్గ సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి బొజ్జ చిన్నవెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం ఉప్పలపాడు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగింది. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామని ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్ళి ధాన్యాన్ని పోస్త అకాల వర్షంతో ధాన్యమంతా తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై రైతాంగం ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రైతులందరికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య, సోమయ్య, రామలింగం, సైదులు, లింగారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్: చిట్యాల 1

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చిట్యాల,నవంబర్ 08, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన వడ్డెర సంఘం నాయకులు నకిరేకల్ మాజీఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు పల్లపు వెంకటయ్య, వడ్డెర సంఘం అద్యక్షులు పీట్ల దుర్గయ్య, మండల అధ్యక్షులు గుంజకృష్ణ, గుంజ నరసింహ, నాయకులు పల్లపు చందు, నరసింహ, పీట్ల ముత్యాలు, గుంజా అశోక్, గుంజ రాకేష్, అలకుంట్ల మోహన్‌రావు, పల్లె అశోక్, ఫీట్ల నరేందర్,గుంజ విఘ్నేష్, మంజుల, మల్లయ్య, గొలుసుల నర్సింగ్‌రావు, యాదగిరి,శంకరయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, దేశపాక రాజేష్,కుక్కల మోహన్, కొసనం అశోక్, ఎస్‌కె షరీఫ్, ఏర్పుల స్వామి ఉన్నారు.

## చిరుమర్తి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం

జడ్పీటిసి బలరామ్ ఆధ్వర్యంలో కదిలిన శ్రేణులు

కట్టంగూర్, నవంబర్ 8, ప్రభాతవార్త

నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ బుధవారం మండలకేంద్రంలో జడ్పీటిసి తరాల బలరామ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తొలుత మండలకేంద్రంలోని శ్రీసాయిమణికంఠ దేవాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్థన్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, మండల నాయకులు,నోముల వెంకటేశ్వర్లు, మేకల రమేష్, బొల్లెద్దు యాదయ్య, శ్రీపాద రామకృష్ణ, వార్డ్‌మెంబర్స్ రెడ్డిపల్లి మనోహర్,మునుగోటి ఉత్తరయ్య,యూత్ నాయకులు మేకల శివ, అంతటి నాగేష్, చిక్కుల లింగస్వామి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-అంగిరేకుల నాగభూషణం

చింతపల్లి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తూ బాలు నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. బుధవారం చింతపల్లి మండల గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్ నేతృత్వంలో చింతపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిపిసిఎస్ మెంబర్, పార్టీ సీనియర్ నాయకులు రాజారావు హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తూ బాలు నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించే దిశగా గ్రామాలలో ఇంటింటి ప్రచారాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి



సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పిపిసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వైస్ ఎంపీపీ యాది గౌడ్, కోఆప్షన్ జహంగీర్, ఉపసర్పంచ్ సలీం, ఎరుకల వెంకటయ్య గౌడ్, కుర్మేడు సర్పంచ్ నరేంద్రప్రసాద్, నెల్వలపల్లి ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద్ రవి, తీదేడు సర్పంచ్ కాయితీ జీతేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అందరికి మేలు

-ముచ్చర్ల యాదగిరి

చింతపల్లి, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీలతో అందరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని మాయమాటలు చెప్పే బీఆర్ఎస్ కాదని, ఏదైనా చేసి చూపించే కాంగ్రెస్ తోటే నిజమైన ప్రగతి అని కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అన్నారు. చింతపల్లి మండలం కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీలతో అందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలితాలు అందుతాయని మాయమాటలు చెప్పే బీఆర్ఎస్ కాదని, ఏదైనా చేసి చూపించే కాంగ్రెస్ తోటనే నిజమైన ప్రగతి అని అన్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి బాలునాయక్‌ను అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ సదానందం, కో.ఆప్షన్ సభ్యుడు సహంగీర్, ఉపసర్పంచ్ సలీం, గ్రామశాఖ అధ్యక్షుడు గోవింద్ రవి, కాసారం శ్రీను, నరసింహా, అబ్బాస్, చాట్ల కిషన్, కదారి సతీష్, వార్డు సభ్యులు కందుల నాగయ్య, కందుకూరి గిరి, అక్బర్ అబ్బయ్య, కొప్పుల శ్రీను, గూడెల్లి కోటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల మేలు కోసమే బిఆర్ఎస్ మేనిఫెస్టో

.... బిఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్‌ను గెలిపించాలి

...బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, జగన్ లాల్ నాయక్

దేవరకొండ,8నవంబర్,(ప్రభాతవార్త :

దేశంలో ఎక్కడా లేనివిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల మేలుకోసం ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేతావత్ బిల్యానాయక్, రామావత్ జగన్ లాల్ నాయక్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని బిల్యానాయక్ నివాసంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు.బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం, కెసిఆర్ బీమా, అదేవిధంగా రైతుబంధు, పెన్షన్ల పెంపు,400ల రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహిళలకు 3వేల జీవన భృతి ఆరోగ్యశ్రీ పెంపు , తదితర పథకాలను అందజేస్తామని వివరించారు. నిస్వార్థ పూరితంగా దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి



నిరంతరం పాటు పడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేతావత్ హరిలాల్‌నాయక్, సర్పంచులు బంగారి జగన్ నాయక్, బాల్‌సింగ్ నాయక్, నిర్మల రాజు నాయక్,మోతీరాం నాయక్, కిరణ్ నాయక్, రాముల నాయక్, రమేష్ నాయక్,బాలాజి నాయక్,నవీన్ నాయక్,శ్రీను, జగన్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిడ్డగా ఆశీర్వదించాలి

... అందోజు శంకరాచారి

చండూరు,8నవంబర్,(ప్రభాతవార్త :

త్వరలో జరగబోయే ఎన్నికలలో మునుగోడు అసెంబ్లీ స్థానంలో నీలి జెండా ఎగురవేస్తామని మునుగోడు బిఎస్పీ పార్టీ అభ్యర్థి అందోజు శంకరాచారి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం చండూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బిఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల స్వార్థ రాజకీయ,ఆర్థిక ప్రయోజనాలతో మునుగోడు నియోజకవర్గం వెనుకబాటుకు గురైందన్నారు.కబ్జాలు, కాంట్రాక్టులపై పెట్టిన శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై పెట్టలేదని విమర్శించారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో జాతీయ పార్టీలు బిసిలకు అవకాశం ఇవ్వలేదని బిసి బిడ్డగా తనకు బిఎస్పీ పార్టీ అవకాశం ఇచ్చిందని , నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలంటే బిసి వర్గాలకు చెందిన వ్యక్తిగా తనకు అవకాశం కల్పించాలని అన్నారు.అంగట్లో సరుకుల్లా ఓటర్లను రాజగోపాల్‌రెడ్డి కొంటున్నారని అన్నారు. బహుజన మేనిఫెస్టోని ప్రతి ఇంటికి చేర్చి ఎన్నికల్లో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.త్వరలో బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మునుగోడులో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. బిఎస్పీని గెలిపించడం ద్వారా బహుజనులు ఈ ఎన్నికల్లో గెలవాలని కోరారు.కార్యక్రమంలోబిఎస్పీ మండల అధ్యక్షుడు నెర్రల ప్రభుదాస్, వివిద మండలాలల నాయకులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# నేడు న్యాయ సేవల దినోత్సవం

నల్లగొండ ప్రభాతవార్త ప్రతినిధి:

న్యాయ సేవలకు సంబందించి ప్రజలకు అవగాహన కల్పించడానికి నేడు న్యాయ సేవల దినోత్సవాన్ని జరపనున్నట్లు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీ బి.దీప్తి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీన తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటి ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ ఆదేశాల మేరకు న్యాయ సేవల దినోత్సవం నాడు న్యాయపరమైన హక్కుల గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడానికి నల్సా సూచనలలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె అట్టి ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు నిరసన సెగ

-ప్రచారాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

చింతపల్లి, ప్రభాతవార్త :



దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు నిరసన సెగ తాకింది. చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారానికి వెళ్ళిన ఎమ్మెల్యేను గ్రామస్తులు అడ్డుకున్నారు. విజమూర్ గేటు నుండి ఊళ్ళోకి రోడ్డు వేసి ఓట్లు అడుగుతానని గత ఎన్నికల సమయంలో ఆయన వాగ్దానం చేశారని గుర్తుచేశారు. ఇంత వరకు తమ ఊరికి రోడ్డు వేయలేదని ప్రచారాన్ని అడ్డుకుని ఆందోళన చేపట్టారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు పేరుతో శంకుస్థాపనలకే పరిమితం చేసి అభివృద్ధి చేస్తున్నామంటూ ప్రజలను మోసం చేస్తూ ప్రజల కోట్లు అడగడం న్యాయం కాదన్నారు. చేసేదేమీ లేక ఎమ్మెల్యే వెనుతిరిగి వెళ్ళారు.

# కంచర్ల భూపాల్‌రెడ్డి విజయం తథ్యం

నల్లగొండ అర్బన్, నవంబర్ 08, (ప్రభాతవార్త:



నల్లగొండలో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి 50వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరొకసారి భువనగిరి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ ఆజాస్ ఉద్దీన్, మహమ్మద్ రిజ్వాన్ అలీ అన్నారు. బుధవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసి నాలుగు దఫాలుగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజయానికి కృషి చేశామన్నారు. నల్లగొండ కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలతో పార్టీ నిజమైనకార్యకర్తలను అందుబాటులో లేకుండా పోయిందని విమర్శించారు.పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మైనార్టీ నాయకుల పట్ల వారికి ఎటువంటి శ్రద్ధ లేదని మండిపడ్డారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హయాంలో వెనుక పడిందని నాడు నేడు నల్లగొండ చూస్తే ఎంతో అభివృద్ధిచెందిందో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో సమీరుద్దీన్, ఎండి ఇమ్రాన్, సలీం, ఆజార్, ఇజాస్, అలీ తదితరులు ఉన్నారు.

# అరాచక శక్తులకు అవకాశం ఇవ్వకండి - సతీష్ రెడ్డి

**లండన్‌లో లింగయ్య గెలుపు కోసం ఎన్ఆర్ఐ పిలుపు**

*నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త*

నకిరేకల్‌లో అరాచక శక్తులకు అవకాశమివ్వకుండా అభివృద్ధిని ముందుండి చేసి చూపిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యనున భారీ మెజార్టీతో గెలిపించాలని, అదే విధంగా భారీ మోర్టీతో గెలిపించి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చెయ్యాలని ఎన్ఆర్ఐ సతీష్ రెడ్డి గొట్టెముక్కల నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మద అభిమానంతో ఐకానిక్ లండన్ టవర్ బ్రిడ్జి నుండి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వారు మాట్లాడారు.గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో నకిరేకల్ రూపు రేఖలను మార్చేశారని, ఎంతో అభివృద్ధిని చేసి చేపారని, ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందాలంటే అందరం కష్టపడి చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఇది అక్కడి ఎన్ఆర్ఐల అందరి కోరిక అని అన్నారు.అదేవిధంగా తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా తర్చిదిద్దుతున్న బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చిరుమర్తి గెలుపును, రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలుపును కానుకగా ఇచ్చి ఆయనను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వారు



నయోజకవర్గ, రాష్ట్ర ప్రజలను కోరారు.ఇప్పుడున్న పథకాలు కొనసాగాలన్నారు, కొత్తగా ఉపాధి అవకాశాలు రావాలన్నారు, మన నకిరేకల్ అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు ఉండాలన్నా ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుని మన నియోజకవర్గాన్ని , రాష్ట్రాన్ని అభివృద్ధి పరుచుకోవాలని లండన్ ఎన్ఆర్ఐలు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్‌కు ఘన స్వాగతం

*చిట్యాల రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఐటి పురపాలికశాఖ మంత్రి కెటిఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరి మొదటిసారిగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి వచ్చిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు కౌన్సిలర్ శేపూరి రవీందర్‌తోపాటు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్దుడు, పలువురు నాయకులకు ఆగ్రామ పార్టీ శ్రేణులు నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ ఆయనకు శాలువాతో కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఒక్క బిఆర్ఎస్‌తోనే సాధ్యమనే నమ్మకంతో బిఆర్ఎస్ లో చేరడం



జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ కృష్ణయ్య, వనమా వెంకటేశ్వర్లు, చెరుకు మధుసూధన్,కోయగూర నర్సింహ, బొడిగె బాలరాజు గౌడ్, బుస్సు బిక్షపతి, గోపగోని నర్సింహ్మ,బుస్సు వరప్రసాద్, బొడిగె రవీందర్,మేడి రవీందర్, కుంభం భాషయ్య, రాచకొండ ముత్యాలు, భీమిడి సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

*చిట్యాల,నవంబర్ 08, ప్రభాతవార్త:*

చిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మున్సిపాలిటీ వార్డులో తిరుగుతూ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేపడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఆరో వార్డులో నిర్వహించే ప్రచార కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్యయాదవ్, వార్డు కౌన్సిలర్ పందిరి గీతరమేష్, కోఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పొననం లక్ష్మయ్య గౌడ్, శీల సత్యనారాయణ, రంగా వెంకన్న, బెలిద సత్యనారాయణ, గజ్జల భాస్కర్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, చందా వెంకన్న, తడక కృష్ణ తదితరులు ఉన్నారు. 10వ వార్డులో



నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సిలివేరు మౌనిక శేఖర్, గ్రంథాలయ చైర్మన్ దాసరి నరసింహ, సిలివేరు యాదగిరి, గందమల్లా శంకర్, కునూరు శంకర్ గౌడ్, ఆమరోజు మాధన్ తదితరులు ఉన్నారు. 8వ వార్డులోని ప్రచారంలో వార్డు కౌన్సిలర్ జిట్ట పద్మ బొందయ్య, రుద్రారం కిష్ణయ్య, జంగయ్య, జిట్ట యాదయ్య, కమ్రుద్దిన్, ఖలీల్, జానీ, నవీన్ తదితరులు ఉన్నారు. 12వ వార్డులో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, జిట్ట శేఖర్, మారగోని రమేష్, తదితరులు ఉన్నారు. 9వ వార్డులో నిర్వహించిన ప్రచారంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య,జెగిని బిక్షంరెడ్డి, కంభంపాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో బిఆర్ఎస్‌కు గట్టి ఎదరు దెబ్బ

**కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు**

**నాగార్జునసాగర్, నవంబర్ 08, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్‌లో బిఆర్ఎస్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. నందికొండ మున్సిపాలిటీకి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్,అదేవిధంగా యువ నాయకులు దేవుళ్ళ సైదేశ్వర్‌రావు, గతంలో టిఆర్ఎస్ తరపున 10వ వార్డు నుంచి పోటీ చేసి పరాజయం చెందిన బండారు శ్రీనివాస్ రంగా నాయక్ గ్రామాలకు చెందిన వివిధ నాయకులు వీరందరూ టిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీ 10వార్డు కౌన్సిలర్ మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనితో సాగర్‌లో టిఆర్ఎస్‌కు గట్టి దెబ్బ తగిలినట్లు అయింది. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అని తెలంగాణ రాష్ట్రం అబివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అందుకు తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మనన కర్ణాటకలింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందికొండ మున్సిపాలిటీ పదవ వార్డు తిరుమలకొండ మోహన్‌రావు, కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు,8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ, యువ నాయకుడు దేవల్ల సైదేశ్వర్‌రావు, ఆదాస్ విక్రమ్,ఓర్సు నరసింహరావు, ఇర్ల రాంబాబు, జంగయ్య, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఉంగరాల శ్రీను, మీసేవ సుమన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# వేముల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త*



ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో పథకాలను ప్రకటించి వాటిని పూర్తి చేస్తామన్న హామీతో ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ హామీలకు ఆకర్షితులై నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజి శాసన సభ్యులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చరారు.వారిని ఆయన పార్టీ కండువాలను కప్పి ఆదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కొప్పు లింగస్వామి హనుమాన్ దేవాలయ మాజి చైర్మన్ , ప్రధాన కార్యదర్శి కొండా కృష్ణ, పగడాల రామలింగం తదితరులు చేరారు, కార్యక్రమంలో మట్టిపల్లి శ్రీనివాస్, గడ్డం పశుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమాచారం వెంటనే ట్యాబ్‌లో నమోదు చేయాలి

*నార్కట్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి కొనుగోలు చేసిన రైతుల సమాచారం త్వరగా ట్యాబ్‌లో నమోదు చేసి బిల్లు సబ్మిట్ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని అన్నారు.బుధవారం మండలంలోని బాజకుంట, అక్కెనపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి పిపిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించి ఆయా కేంద్రాల సిబ్బందికి సూచించారు.అదే విధంగా రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యంను తీసుకురావాలని, తాలు ఉంటే తప్పకుండా తూర్పారపట్టాలని తెలియజేశారు.ఆమె వెంట ఏపిఎం డి.మైసేశ్వర్ రావు, సిసిలు వి.జ్యోతి, డి.రమాదేవి కమిటి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# బావిలో పడి వ్యక్తి మృతి

*కేతేపల్లి,నవంబర్ 08, ప్రభాతవార్త:*



మంగళవారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో కొత్తపేట గ్రామానికి చెందిన చందుపట్ల జైలు తండ్రి లేట్ మిన్నయ్య, వయస్సు 57సంవత్సరాలు అను అతను చేపల వేటకు వెళ్ళి కొత్తపేట గ్రామ శివారులో గల బుర్రి పిచ్చిరెడ్డి తండ్రి నారాయణరెడ్డి వ్యవసాయ బావి దగ్గర ఎర్రలు కోసం తవ్వుతుండగా తనకున్న అనారోగ్య సమస్య వలన అనుకోకుండా అట్టి బావిలో పడగా బావిలో నీరు మింగి ఊపిరి ఆడక చనిపోయాడు. పిర్యాది ఆయిన మృతుని భార్య ఎల్లమ్మ మరియు గ్రామస్తులు సుమారు రాత్రి 8గంటల ప్రాంతంలో మృతుని శవాన్ని అట్టి బావినుండి తీసినారు.మృతుని బార్య అయిన చందుపట్ల ఎల్లమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

# ప్రజా స్వామ్య పరిరక్షణకే కాంగ్రెస్ పార్టీలో చేరా

**18వేల కోట్లకు అమ్ముడుపోతే పార్టీ ఎందుకు మారుతా**

**కెసిఆర్ పాలనను అంతమొందించడమే నాలక్ష్యం**

**బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే**

**మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి**

**చండూరు,8నవంబర్,ప్రభాతవార్త :** ప్రజా స్వామ్య పరిరక్షణకోసమే తిరిగి తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని మాజి ఎమ్మెల్యే ,మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం భవాని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన చేస్తూ బాధల తెలంగాణగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పోరాటం కెసిఆర్ కుటుంబ, అవినీతి పాలనపై అని అన్నారు.18నెలల పదవీకాలాన్ని త్యాగం చేసింది మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికోసమేనని, పునరుద్ఘాటించారు. ఉప ఎన్నికల ప్రచారంలో 18వేల కోట్ల కాంట్రాక్టు పనులకు అమ్ముడు పోయానని బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేశారని ,అది నిజమైతే ఇప్పుడు మళ్లి పార్టీ మారేవాడిని కాదని స్పష్టం చేశారు. కెసిఆర్ కుటుంబ పాలనను అంతమొందించాలని బిజెపి పార్టీలో చేరి అమిత్‌షాతో కలిసి రాష్ట్రంలో కెఇసిఆర్‌ను గద్దె దింపాలనుకుంటే బిఆర్ఎస్ ,బిజెపి రెండు కలిసి పోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన అంతమొందించాలనే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్



కమ్యూనిస్టులు కలిసి కెసిఆర్‌ను ఓడించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. శాసన సభలో ప్రశ్నించేవారు లేకుండా చేశారని అన్నారు.2018 ఎన్నికల్లో తన గెలుపుకు కమ్యూనిస్టులు సహకరించారని , ఇప్పుడుకూడా తన గెలుపుకు సహకరించాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మునుగోడు మాజి ఎమ్మెల్యేలు పల్లా వెంకట్‌రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ సీనియర్ నాయకులు రత్నాకర్‌రావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నలపరాజు సతీష్,ఉడతలపల్లి సర్పంచ్ కొరిమి అలివేలు, ఓంకారం, దోటి వెంకటేష్ యాదవ్, వెంకట్‌రెడ్డి, పల్లె వెంకన్న, గొల్లగడూడెం సర్పంచ్ సాపిడి రాములు, కాంగ్రెస్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి

**భువనగిరి ఖిల్లాపై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం : గూడూరు నారాయణరెడ్డి**



**బీబీనగర్, నవంబర్ 8 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించడం సాధ్యమౌతుందని భువనగిరి నియొజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకోవాలని చూస్తునా న్నరన్నారు. వారి మాటలను నమ్మవద్దన్నారు. 2014 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామంటూ ఆశపెట్టి ఓట్లు దండుకున్నారని, దళిత బంధు పేరుతో మరోసారి ప్రజలున మోసం చేయాలని చూస్తుందన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ ఏమైనాయని ఆయన ప్రశ్నించారు. ఆచరణకు సాద్యం కాని పథకాలతో ప్రజలను మోసం చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోతే రాష్ట్రంలో కొనసాగుతున్న పథకాలు రద్దు అవుతాయని అధికార పార్టీ నాయకులు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సారి ఎన్నికల్లో నియోజవకర్గంతో పాటు రాష్ట్రంలో బిజెపి గెలుపును ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే నిధులతో పాటు తన సొంత నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో సాఫ్ట్‌వేర్ కారిడార్‌ను నెలకొల్పేందుకు కృషి చేస్తానన్నారు. మూసీ ప్రక్షాళన కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మూసీ ప్రక్షాళన చేయనుట్లు ఆయన తెలిపారు. మూసీ వాగుపై రుద్రవెల్లి, సంగెం, జంపల్లి, ఇంద్రియాల గ్రామాల వద్ద బ్రిడ్జీల నిర్మాణాలు చేపట్టడం జరుగుతంఉదన్నారు. తాను గెలిచిన ఆరు నెలల్లోపే భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం సొంత నిధులతో చేపడతామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ద్వారా నష్టపోతున్న పేద రైతాంగానికి నష్టం వాటిల్లకుండా ప్రధానమంత్రి మోడీతో మాట్లాడి న్యాయం చేయనున్నట్లు తెలిపారు. వలిగొండ మండలాన్ని హెచ్‌ఎండిఎ పరిధిలో చేర్పించి వలిగొండ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా గోశాల ఏర్పాటుకు, ఇప్పటి వరకు కొనసాగిస్తున్న స్వర్గలోక వాహన సేవలతో పాటు పేద రోగులకు ఉచిత మందుల పంపిణీ, చేతి వృత్తిదారులకు, రజక, నాయి బ్రాహ్మణ, కుమ్మరి, పద్మశాలి కుటుంబాలకు పనిముట్ల పంపిణీ, పేద నవ దంపతులకు ఉచిత తాలిబొట్టు, మట్టెల పంపిణీ కార్యక్రమం మరింత విస్తృత పర్చనున్నట్లు తెలిపారు. టోల్‌గేట్ వద్ద ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు. భువనగిరి ప్రజల శ్రేయస్సు కోసం అనుక్షణం కృషి చేస్తూ ఈ ప్రాంత వాసిగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడే వ్యక్తినన్నారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

# సోషల్ మీడియా కట్టడి పకడ్బందీ చర్యలు

**పెయిడ్ న్యూస్, ఆర్టికల్స్ ఎక్కువగా గుర్తించాలి**

**కోడ్ ఉల్లంఘనపై చర్యలు తప్పవు**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్**

**కోదాడ రూరల్ ప్రభాతవార్త :** జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా వచ్చే వార్తలు, ప్రకటనలు ట్రాకింగ్ ద్వారా కట్టడికి పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ కమిటీ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనల మేరకు దినపత్రికలు, వివిధ ఛానల్స్‌లలో వచ్చే వార్తలు, ఆర్టికల్స్‌లను నిరంతరం పరిశీలన చేసి సస్పెక్టెడ్, పెయిడ్ న్యూస్, ఆర్టికల్స్‌పై ఆయా నియోజకవర్గాల ఆర్ఓలకు క్రమ మార్గం ద్వారా తదుపరి చర్యలపై పంపించాలని, అలాగే వ్యయ పరిశీలకులకు సమాచారం అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు తీసుకోవాలని, సోషల్ మీడియా కట్టడికి




నోడల్ అధికారితో పాటు కిమటీని ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చే వార్తలు, ఆర్టికల్స్‌పై ట్రాకింగ్ సిస్టం ద్వారా గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి సస్పెక్టెడ్ ఐటమ్స్‌పై కమిటీతో సమీక్షించారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ రమేష్ కుమార్, డిఈ మల్లేషం, కమిటీ సభ్యులు వీరారెడ్డి, బి.కృష్ణ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి

**గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తా**

**నూటికి నూరు శాతం మేనిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్**

**అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ రావాలి**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్**

**చందంపేట,8నవంబర్,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, దేవరకొండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చందంపేట మండలంలోని కోరుట్ల, ముర్పునూతల, చందంపేట, అచ్చంపేట పట్టి, పోల్యానాయక్ తండా, ముడుదండ్ల ,గుట్టి పల్లి,గన్నేర్లపల్లి ,పోలేపల్లి బిల్డింగ్ తండా ఆయా గ్రామాలలో పలు వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు.కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృధినద సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాలలో ప్రజలు స్వచ్ఛంధంగా కదలి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూటికి నూరు శాతం మేనిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేఅని, జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ రావాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే అని, పరిపాలన పైరవీకారులదే అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత యువతదే అని, కెసిఆర్ నాయకత్వం తెలంగాణకు శ్రీరామ రక్ష అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు పొందుపరచడం జరిగిందని, మళ్లి రానున్నది కెసిఆర్ ప్రభుత్వం అని ,



ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని సంక్షేమ పథకాల అమలు చేయడానికి తనను ఆదరించి నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, నేనాతవ్ కిషన్ నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, ఉపాధ్యక్షులు ,మాజి ఎంపిపి గోవింద్ యాదవ్, రాజవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి కేతావత్ బాలు, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కేతావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, సర్పంచులు అర్జున్ సింగ్,పాపా నాయక్,అనురాధ, కవిత అనంతగిరి, లోక్యానాయక్,అలివేలు రామ కృష్ణ, శంకర్‌రావు, జంగమ్మ, రవి ,మోహన్ కృష్ణ, అభిషేక్, కృష్ణ, జంబో, తదితరులు పాల్గొన్నారు.

# లింగ బసవేశ్వర స్వామి ఆలంయలో కుంభం ప్రత్యేక పూజలు



**బీబీనగర్, నవంబర్ 8 ప్రభాతవార్త :** బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో భువనగిరి నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బుధవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరపున భువనగిరి నియొజకవర్గం నామినేషన్ దాఖలు చేయడానికి వెల్తూ శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కుంభం సతీమణి కుంభం కిరణ్ జ్యోతిరెడ్డి, కుమారుడు శ్రీరామ్‌రెడ్డి, కుమార్తెలు కీర్తిరెడ్డి, స్ఫూర్తిరెడ్డి, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, బీబీనగర్ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలక్రిష్ణగౌడ్, బండారు ఆగమయ్య, పంజాల పెంటయ్యగౌడ్, పంజాల వెంకటేశం, వాసుదేవరెడ్డి, నిఖిల్‌రెడ్డి, గండు బస్వయ్య యాదవ్, మండల నాయకులు తదితరులున్నారు.

# బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

**ఆశీర్వదించండి భువనగిరిని అభివృద్ధి చేస్తా**
**కుంభం నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన జనం**
**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ హాయాంలో జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలో నామినేషన్ వేసిన సందర్భంగా సాయిబాబా గుడి నుండి భువనగిరి ర్యాలీలో భాగంగా స్థానిక వినాయక చౌరస్తాలో సమావేశంలో ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ హయాంలో పేద ప్రజలకు చేసింది ఏం లేదని ప్రతి ఇంటికి 6 గ్యారెంటీలు మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ట్రిబుల్ ఆర్ బాధితులకు అనేక రకాల ఇబ్బందులు గురిచేసి, పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసారని ఆగ్రహించాడు. సీఎం కెసిఆర్ మాటలు విని మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు అభివృద్ధి చెందుతారని అన్నారు. పునాదిగాని కాలువ ద్వారా రైతుల సాగునీరు అందించి ఆదుకుంటామని అన్నారు. గతంలో ఎంతో మంది మహనీయులు ఇక్కడి నుండి మహా మేధావులు, మహనీయులు పోటీ చేసి విజయం సాధించి అనేక అభివృద్ధిఇ చేసి ప్రజలు సహకరించాలని అన్నారు. కానీ ప్రస్తుతం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలం అయ్యారని, సుదీర్ఘ పాలన చేసి ప్రజలకు అభివృద్ధి చేశారని ఆయన గుర్తు చేశారు. చిరు వ్యాపారులకు జీఎస్టీతో వివిధ రకాల వ్యాపారస్తులు అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేసి జీఎస్టీ పన్నును దౌర్జన్యంగా వసూలు చేసి పేద మధ్య రకాల ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జీఎస్టీ పనులు పూర్తిగా తొలగిస్తామని అన్నారు. చేనేత కార్మికుల్లో వెలుగులు నింపే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటన ఉన్నాయని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక నోటిఫికేషన్ వేసి ప్రశ్న పత్రాలను లీకేజీ చేసి, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటాన్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కుటుంబాలని ఆదుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ సబ్ ప్లాన్ చట్టం అమలులోకి తెచ్చి బడ్జెట్‌లో సగం నీధులు బీసీలకే ఖర్చు చేసి, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగిన చర్యేలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులను పారదర్శకంగా భర్తీ చేసి, తక్షణమే వివిధ రకాల శాఖలలో ఖాళీలు పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. భువనగిరి నియోజకవర్గాలలో రైతులకు సాగునీరు అందించి, రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు గిట్టుబాటు ధర అందజేస్తామని అన్నారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక లక్షల కోట్లు స్కామ్ చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. భువనగిరి పట్టణంలో వేసిన సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలలో నాణ్యత లేకుండా పనులు చేపట్టారని ఆరోపించారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చి మైనార్టీ సోదరులకు మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. పోరాటాల చరిత్ర కలిగిన విప్లవాల జిల్లా భువనగిరి కిల్లా చారిత్రాత్మకమని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిలాన కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని మొదనష్టపు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టిన పార్టీని వీడకుండా కాంగ్రెస్ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముహూర్తం చేశాడని గుర్తు చేశారు. బీబీ నగర్ ఏయిమ్స్‌కు రూ.1000కోట్లు మంజూరు చేసినట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కానీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు లేదని, లక్షల కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు ఇవ్వలేదని ప్రశ్నించచారు. 42వేల కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ పనులు కమిషన్ల కక్కుర్తి కోసమేనని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో శాసనసభ జరిగే ఎన్నికలలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు భువనగిరి జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, బీసుకుంట్ల సత్యనారాయణ, తంగళ్లపల్లి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, ఈరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.





# ఆస్తి కోసం సోదరిని హత్యచేసిన అన్న




**సూర్యాపేటక్రైం, నవంబర్ 8, ప్రభాతవార్త:**

నేరస్థుడు ఆనుములపురి రాజకుమార్(60) 10 సంవత్సరాల క్రితం తన చెల్లి అనుములపూరి స్వరూపరాణి వద్ద తన తండ్రి పేరు మీద గల 300 గజాల ప్లాట్ కాగితాలు కుదువపెట్టి 50000 లు తీసుకొన్నాడు. నేరస్థుడు గత 6 నెలల నుండి పైసలు కడుతాను ప్లాట్ కాగితాలు ఇవ్వమని తన చెల్లి( మృతురాలు) ని అడుగుచుండగా, కాగితాలు లేవు ఏమి లేవు అది నాన్న సంపాదించిన ఆస్తి, నాకు కూడా అందులో సమాన వాటా ఉంది, నీకు ఇచ్చిన డబ్బులకు వడ్డీ లేక్క కడితే నీ వాట ప్లాట్ కి సరిపోయినయి ఇక నీకు ప్లాట్ ఎక్కడిది. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని ప్లాట్ కాగితాలు ఇవ్వకపోవడంతో కోపం పెంచుకున్న నేరస్థుడు ఇక లాభం లేదని తన చెల్లిని చంపి అయిన తన ప్లాట్ కాగితాలు, తన చెల్లి వద్ద ఉన్న బంగారం దొంగిలించాలని నిర్ణయించుకొని తేదీ 5/11/2023 రోజు సాయంత్రం అందాజ 4:30 గంటల సమయంలో సీతారాపురం, సూర్యాపేటలోని తన చెల్లి అయిన స్వరూపరాణి ఇంటికి వెళ్లి ఆమె ఒంటరిగా ఉన్నది చూసి ఇనుప బద్దెతో తలపై విచక్షణా రహితంగా కొట్టి, ఆమె మెడ మీద ఉన్న పూస్తెల తాడు తీసుకొని అక్కడ ఉన్న గుడ్డలకు నిప్పంటించి ఆమె మొహం మీద వెసి, కరెంట్ ప్రమాదం జరిగినట్లు నమ్మించాలని అక్కడ నుండి పారిపోయాడు. తదుపరి సూర్యాపేట పట్టణ పోలీస్ వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి చుట్టుపక్కల వారిని విచారించి నేరస్థుడుని గుర్తించి మిస్టరీని చేదించినారు.

# నిడమనూరు మండల విద్యార్థికి గోల్డ్ మెడల్




**నిడమనూరు, నవంబరు 08, ప్రభాతవార్త :** నిడమనూరు మండలం బాలాపురం గ్రామానికి చెందిన బొమ్ము వరలక్ష్మి మహాత్మాగాంధీ యూనివర్సిటీ నల్లగొండలో ఎంబీఏ ఫైనాన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. వరలక్ష్మి గోల్డ్‌మెడల్ సాధించడంతో పాటు కానిస్టేబుల్ ఉద్యోగం రావడం పట్ల తల్లిదండ్రులు మంగమ్మ కోటేశ్వర్‌రావులు అనందం వ్యక్తం చేశారు. మంగమ్మ కోటేశ్వర్‌రావులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో చిన్న కుమార్తె వరలక్ష్మి కానిస్టేబుల్ ఉద్యోగం, గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామస్థులు అమెను అభినందించారు.

# కేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



**తుర్కపల్లి, ప్రభాతవార్త :** సీఎం కేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్ అన్నారు. తుర్కపల్లి మండలం గంధమల్ల, ఇంద్రనగర్, భీమరిగుడం, తిరుమలపురం గ్రామాలలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు తేజస్వీ నిఖిల్ మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అనేక మంది యువకులు, మహిళలు, ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. సీఎం కేసిఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందరికి అందుతున్నాయని పేర్కొన్నారు. మరోసారి ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించుకుని ఆలేరును మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, గంధమల్ల సర్పంచ్ వాణి పరమేష్, మండల ఉపాధ్యక్షుడు పనగట్ల రాజనర్సయ్య, వాసాలమర్రి సర్పంచ్ పోగుల ఆంజనేయులు, దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, గంధమల్ల గ్రామశాఖ అశోక్, ఇంద్రనగర్ గ్రామశాఖ ప్రేమ్‌సాగర్, తిర్మలాపురం గ్రామశాఖ రామకృష్ణారెడ్డి, మాదాపూర్ ఉపసర్పంచ్ సీతారాజు, సీనియర్ నాయకులు ఎసబోయిన రాజయ్య, గుళ్ళని బాలనర్సింహ, సీత నారాయణ, సీత యాదగిరి, శిలుగురి బాలయ్య, కోడూరి ఆంజనేయులు, భాస్కర్‌నాయక్, బాలు నాయక్, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు పనగట్ల లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు



**తుర్కపల్లి, ప్రభాతవార్త :** ఏసీపీ శివరాంరెడ్డి సూచనల మేరకు యాదగిరిగుట్ట సీఐ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు గంధమల్ల, వీరారెడ్డిపల్లి, వాసాలమర్రి, తిరుమలాపురం, నాగాయపల్లి, మాదాపురం, గోపాలపురం, కొండాపురం గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక పోలీసులు బుధవారం సమస్యాత్మక గ్రామాల్లో కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. ఓటరు అవగాహన, చైతన్యం కలిగి ఉండాలని, నిజాయతీగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఎన్నికల ఫిర్యాదులపై అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాఘవేందర్‌గౌడ్, కేంద్ర బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

# అశీర్వదించి,అసెంబ్లీకి పంపండి, అభివృద్దిని కొనసాగిస్తా



**మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త**

ప్రజా నాయకుడిగా గాక ప్రజాసేవడిగా నిత్యం మీమద్యదే ఉంటూ మీ అవసరాలను గుర్తించి వాటికి పరిష్కారం చూపడమే లక్ష్యంగా తాను ఎల్లవేళాల మీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న తనను మరోసారి అశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే అభివృద్దిన కొనసాగిస్తానని బారాస అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ప్రగతియాత్రలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాపురంలో 42,44,48 వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వందలాది కోట్లతో మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి ఖర్చు చేయడంతో పాటు సుమారు 520కోట్ల వ్యయంతో పట్టణంలోని అన్ని వార్డులను ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలను అందించనన్నారు. పట్టణంలోని అవాస వార్డుల అభివృద్దితో పాటు మౌలిక వసతుల కల్పన, అంతర్గత రహదారుల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ కొరకు పైవంతెనలు ఏర్పాటు, ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు తదితర పనులను చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. పథకాల లబ్దిదారులే ప్రచార కార్యకర్తలుగా పనిచేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తమ గెలుపుకు వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ అన్ని అను బంధసంఘాల బాధ్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ చైర్మన్ మెరుగు రోశయ్య, ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగారు జ నాచారి, కౌన్సిలర్లు చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్, మల్గం రమేష్, పట్టణ ప్రధానకార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఖాదర్, వజ్రం, దైద సోముసుందర్, పూనాటి లక్ష్మినారాయణ, అయిల్ శ్రీను, అశోక్, సంజయ్, రామస్వామి, షోయబ్, వుప్పాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ విజయం కోసం అందరూ పని చేయాలి

**త్రిపురారం,8నవంబర్,ప్రభాతవార్త :**



సీఎల్పీ మాజి నేత , తన తండ్రి కుందూరు జానారెడ్డి చేసిన అభివృద్దే తప్ప ఈ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని జరిగిన అభివృద్ధి ఏమి లేదని ,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని , రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు అందరూ కృషి చేయాలని నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు బుడి తండా,పాల్తీ తండాలలోని సుమారు 120కుటుంబాలు బుదారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా జయవీర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు తాగు,సాగు నీరు, విద్యుత్ ,రహదారులు తదితర మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉండాలన్నారు. పార్టీ ఆరు గ్యారెంటీ హామీలతో రూపొందించిన ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. రాబోయే 20 రోజులు కాంగ్రెస్‌పార్టీ కోసం పని చేస్తే ,ఐదేళ్లు మీ సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, దన్సింగ్ నాయక్, అనంతరెడ్డి, నర్సిరెడ్డి, హర్యానాయక్, పద్మ, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి: డిఆర్‌డిఓ కలిందిని

**మాడ్గులపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:**



వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కలిందిని అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండల పరిధిలోని చిరుమర్తి ఆగామోత్కూర్ గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నిల్వ ఉంచిన ధాన్యం కొనుగోలు, ఎగుమతి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలకు ధాన్యం తడవకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం షేక్ నిజాముద్దీన్, సిసి నాగయ్యలతో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వసతులపై సమీక్షా ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త**



ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులు, పంచాయతీకార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంపుల ఏర్పాటు,మరుగుదొడ్ల తదితర మౌలిక వసతుల కల్పనకు స్థానికంగా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పనుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారుల, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త**



ఎస్‌సి వర్గీకరణ కొరకు ఎంఅర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు , మహాజన సోషలిస్ట్‌పార్టీ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అధ్వర్యంలో హైద్రాబాద్‌లోని ఫరేడ్‌గ్రౌండ్‌లో ఈనెల 11న నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అహ్మద్‌ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులో విహెచ్‌పిఎస్ నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి వెంకన్నయాదవ్‌తో కలిసి మహాసభ కరపత్రాలను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ డిసెంబర్ జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశంలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా నాయకులు కూరాకుల రవీందర్‌కుమార్ హాజరై తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఅర్‌పిఎస్, బిసి సంఘం, విహెచ్‌పిఎస్ నాయకులు అంజనేయులు, పొదిల వెంకన్న, భాస్కర్, సైదులు, శేఖర్, శంకర్, మధన్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు భారాస ఎమ్మెల్యేగా భాస్కర్‌రావు నామినేషన్

**మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త**



మిర్యాలగూడ నియోజకవర్గ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఈనెల 9న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి అనం తరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అర్టీసి బస్టాండ్ మీదుగా రాజీవ్‌చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఉదయం 10గంటలకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణ, మండలం, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల పార్టీ కమిటీలు అన్ని అనుబంధ సంఘాల బాధ్యులతో పాటు భారీ ఎత్తున మహిళలు, యువకులు తరలిరావాలన్నారు.

## నేడు భారాస ఎమ్మెల్యేగా భాస్కర్‌రావు నామినేషన్

**మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త**

మిర్యాలగూడ నియోజకవర్గ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఈనెల 9న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అర్టీసి బస్టాండ్ మీదుగా రాజీవ్‌చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఉదయం 10గంటలకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణ, మండలం, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల పార్టీ కమిటీలు అన్ని అనుబంధ సంఘాల బాధ్యులతో పాటు భారీ ఎత్తున మహిళలు, యువకులు తరలిరావాలన్నారు.

## బిజెపిలో పలువురు చేరిక

**త్రిపురారం, నవంబర్ 8 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన సుమారు 20 కుటుంబాలు బుధవారం కిలారి శ్రీను అధ్వర్యంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి సాదారంగా అహ్వానించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మేదరి సైదులు, గోవింద్‌నాయక్, కిలారు సైదులుయాదవ్, సంతోష్, నర్సింహ్మ, రామకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఘన స్వాగతం

**మిర్యాలగూడ, నవంబర్ 8 ప్రభాతవార్త**



ప్రగతియాత్రలో భాగంగా పట్టణంలోని సీతారాంపురం పరిధిలో గల 42వ వార్డులో బుధవారం బిఅర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్ అధ్వర్యంలో పూలవర్షంతో స్వాగతం పలుతుకూ గజమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం భాస్కర్‌రావు మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి తాను ప్రత్యేకంగా కృషి చేశానని, వార్డుల్లో మిగిలిన సమస్యల పరిష్కారం కొరకు పనిచేస్తానన్నారు. వార్డులోని మహిళలు ప్రభుత్వ కార్యక్రమాలను గ్రజల్లోకి తీసుకెళ్లి ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఅర్ఎస్ నాయకులు చీదెళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్‌రెడ్డి గెలుపు కొరకు పాస్టర్ల ఇంటింటికి ప్రచారం



**పెన్‌పహాడ్, నవంబర్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్, క్రైస్తవ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిషప్ దుర్గ ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల పాస్టర్లు మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపొందాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ బి.ఆర్.యస్ పార్టీ సంక్షేమ పథకాలు, మంత్రి జగదీష్‌రెడ్డి మూడవ సారి శాసనసభ్యులుగా బారీ మెజారిటీతో గెలిపించడానికి ఉప యోగపడుతున్నాయని తెలిపారు. ఏ ఇంటికి వెళ్లిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశారని చెప్పుచున్నారని, కాలేశ్వరం నీళ్లు పెన్‌పహాడ్ మండలం చివరి ఆయకట్టు వరకు అందించిన ఘనత మంత్రి జగదీష్ రెడ్డిదేనని, వారి కృషి వల్ల సూర్యాపేట పట్టణం నుండి మారు మూల తాండలకు కూడా రోడ్లు వేశారని, వృద్దులకు, వంటరి మహిళాలకు, ఏయిడ్స్ వ్యాది గ్రాస్థులకు, బోదకాలు వారికి పెన్షన్‌లు ఇస్తున్నారని ప్రజలు సంతోషాన్ని వ్యక్తప రుస్తున్నారని అన్నారు. ఇంకా ప్రత్యేకంగా క్రైస్తవులను ప్రేమించి క్రైస్తవ భవనానికి ఎకరం స్థలం ఇచ్చి 3 కోట్లతో నిర్మాణం శంకుస్థాపన చేశారని, సమాదుల తోట ఏర్పాటు చేశారని, దేశంలో ఎక్డ లేని విధంగా తెలంగాణ క్రైస్తవ ప్రజలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మత సమరష్యాతాను కాపాడుచున్నారని, అందుకు క్రిస్మస్ పండుగకు పేద క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గనికి క్రిస్మస్ పీస్ట్‌కు 2 లక్షలు, 100 జతల బట్టలు రాష్ట్ర వ్యాప్తంగా పంపుతున్నారని, మంత్రి జగదీష్‌రెడ్డి ప్రతి సంవత్సరం వెయ్యి కాక, అదనంగా 2 వేలు తెప్పించి ఇస్తున్నారని, అభివృద్ధికి కేరాఫ్ జగదీష్‌రెడ్డి అని ప్రతి చర్చిలలో అధిక మెజారిటీ కొరకు ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ, బొక్క ఏలీయా, రాజు, పెన్‌పహాడ్ మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. డాజాన్ ప్రకాస్, సీనియర్ పాస్టర్ కోరే దేవదానం, పాస్టర్ మీసాల ఏసురత్నం పాస్టర్ యం. రూబెన్, పాస్టర్ రాయిలి శేఖర్, పాస్టర్ మామిడి క్రిష్టాపాల్ మీడియా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

---

# గత పాలకుల కాలంలో అభివృద్ధి శూన్యం, అభివృద్ధి చేశా ఆశీర్వదించండి

## ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



**నూతనకల్, నవంబర్ 8, ప్రభాతవార్త:** 68 సంవత్సరాలుగా గత పాలకులు చేసిన అభివృద్ధి శూన్యమని తాను 9 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి చూసి ఆశీర్వదించి ఓటేసి అత్యధిక మోజార్టితో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బక్కహెమ్ల, తండా, టేక్య తండా, సోమ్లా తండా, తాళ్లసింగారం ఎడవెల్లి వెంకేపల్లి, చిల్పకుంట్ల ఎర్రపహాడ్, గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ గత పాలకుల కాలంలో నియోజకవర్గం సాగునీరు లేక మారిందని తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత గోదావరి జలాలతో గ్రామంలోని అన్ని చెరువుల కుంటలు నింపి లక్షల ఎకరాలకు నీటిని అందించాలని అన్నారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో వాగ్దానం చేసిన పథకాలనే కాకుండా వాగ్దానం చేయని పథకాలను కూడా అమలు చేసిన ఘనత దేశంలో కేసీఆర్‌కే దక్కిందని వారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబందు రైతు బీమా, రుణమాఫీ, దళితబందు గృహలక్ష్మి బీసీ బందు, కులాల అభివృద్ధి కోసం యాదవులకు గొర్రెల పంపినీ రజక నాయిబ్రహ్మణులకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి అనేక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. గతంలో నియోజకవర్గ కక్షలు రక్తపాతంతో ఉన్న ఈ ప్రాంతం సమగ్రంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వారన్నారు. గ్రామాల్లో ప్రతి వీదిన సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని మిషన్ భగీరథ తో తాగునీటి సమస్యను తీర్చుమని తెలిపారు. చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి మూడోసారి గెలిపించి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చేయాల్సిన బాద్యత నియోజకవర్గ ప్రజలందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, బీఆర్ఎస్ మండల అద్యక్షులు మున్న మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజల సమస్యలు పరిష్కరించేది సిపిఎం పార్టీనే



**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 8 ప్రభాతవార్త** ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పోరాడేది సిపిఎం పార్టీయేనని హుజూర్‌నగర్ అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి మల్లు లక్ష్మి అన్నారు. హుజూర్‌నగర్ సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాటా ్లడుతూ కమ్యూనిస్టులు పేద, బడుగు వరా ్గల హక్కులకై పోరాడతారని అలాంటి ఉద్యమ పార్టీకి ఓటర్లు మద్దతివ్వాలని అన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన, ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని విమర్శించారు. లక్షలకోట్ ్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ ఇంజనీరింగ్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల కుంగిపోయిందని ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత అన్నారు. కేం ద్రంలో బిజెపి మతవాద పార్టీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. ప్రజలవైపు ఉండే సిపిఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసేలా నాయకులు ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, పోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, నాయకులు తుమ్మకొమ్మ యోనా, రేపాకుల మురళి, నర్సింగ్ లింగమ్మ, ఇందిరాల లక్ష్మి, తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మినర్సింహ, చినవీరమల్లు, జక్కుల వెంకటేశ్వరు ్లు, పాశంవెంకటనారాయణ, తురక వీరయ్య, చింతకుంట్ల వీరయ్య, శీలం సాంబయ ్య, శ్రీను, చందాల భిక్షం, నెట్టె వెంకటేశ్వర్లు, మాధవరావు, నరి ్సంహాచారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

---

# సైదిరెడ్డి గెలుపు కోరుతూ గడప గడపకు ప్రచారం

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎని ్నకల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోరుతూ పట్టణంలోని 7వ వారు ్డలో పట్టణ పార్టీ అధ ్యక్షుడు చిటా ్యల అమర్‌నాథ్‌రెడ్డి ఆధ ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్ ్యేగా శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ ్యర్థించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడి ్డ మాటా ్లడుతూ ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దని, హుజూర్‌నగర్‌ను అభివృద్ధి చేసిన సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రవ ంలో బ ూత్‌కన్వీనర్ అ మరోజు నాగ రాజు, పల్లపు వరప్రసాద్, గోపి, రా మా ంజనేయులు, అనిల్, వంశీ, రాము, సందీప్, మహేష్, ఉపేందర్, యాదగిరి, డేవిడ్, సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



---

# సూర్యాపేట వార్త

# కోదాడ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థిగా మట్టిపెల్లి సైదులు



**మోతె, నవంబర్ 8, ప్రభాతవార్త:** జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మట్టిపల్లి సైదులను కోదాడ నియోజకవర్గం సీపీఐఎం అభ్యర్థిగా రాష్ట్ర కమిటీ మంగళవారం నిర్ణయిం చింది. సైదులు స్వగ్రామం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామం. 2004 నుంచి పార్టీలో చురుకుగా పని చేస్తున్నాడు. గత 19 సం వత్స రాల నుండి ప్రజా సమస్యలపై అలుపు ఎరగకుండా పోరాటం చేస్తున్నాడు. పార్టీ తన సేవలను గుర్తించి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుతం, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గతంలో ఎస్ఎఫ్ఎస్ఐ మండల మోతే కన్వీనర్‌గా, డివైఎఫ్ఎస్ఐ సూర్యాపేట డివిజన్ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శిగా, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా, సూర్యాపేట డివిజన్ పార్టీ కమిటీ సభ్యునిగా పనిచేశారు. సైదులును నియోజకవర్గ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల, పార్టీ కార్యకర్తలు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్ఎం బి. విజయభాస్కర్

**మోతె, నవంబర్ 8, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ మేనేజర్ బి. విజయబాస్కర్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో నూతనంగా బ్రాంచ్ నూతన భవనాన్ని ప్రారంబించి మాట్లాడారు. రైతులకు బ్యాంకుల్లో క్రాప్ లోన్లు, బంగారంపై తక్కువ వడ్డీకి రుణాలు, సంఘ బంధం ద్వారా మహిళలకు రుణాలు ఇవ్వబడునని ఈ అవకాశాన్ని రైతులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖాతాదారులకు ఇబ్బంది కలగకుండా నూతన భవనంలోకి మారడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి బ్రాంచ్ మేనేజర్ ఎం. రాజు, క్యాషియర్ చక్రదర్, మార్కెటింగ్ అదికారి శివప్రసాద్, సంతోష్, అన్వేష్, అనిల్‌కుమార్, అటెండర్ సైదులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# మరో మూడు నామినేషన్లు నమోదు



**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 8 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ అసెంబ్లీ భాగంగా స్థానిక తహ సిల్దార్ కార్యాలయంలోఉన్న రిట ర్నింగ్ కార్యాలయంలో బుధవారం మూడు నామినేషన్లు వే యడం జరిగింది. నామినేషన్ దాఖలు చేసిన వారిలో బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి తరపున ఆ పార్టీ ప్రతినిధి ఎన్. శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేయగా ధర్మ సమాజ్ పార్టీ నుండి పిల్లలమర్రి లావణ్య, స్వతంత్ర అభ్యర్థిగా అవిరెండ్ల జ్యోతిలు నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటి వరకు 7 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి జగదీష్‌రెడ్డి తెలిపారు.

# ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు మద్దతు

తుర్కపల్లి, ప్రభాతవార్త :

ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకు మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ టీస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆలేరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్నిదశల వారీగా ఇస్తూ దళితుల ఆర్థిక స్వలంభనకు కృషి చేస్తున్న టీఆర్ఎస్ పార్టీకి ఆలేరులో భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ కాసగల రమేష్, జిల్లా ఇంచార్జ గంగాపురం స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు సంగిస్వామి, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి వెంకట్, మోటకొండూర్ మండల అధ్యక్షుడు వెల్మజాల యాదయ్య, బొమ్మలరామారం మండల అధ్యక్షుడు తూడి నారాయణ, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు గుర్రం



మహేందర్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు జేరిపోతుల గిరి, ఆలేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

వలిగొండ ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ సారద్యంలో సాధించిన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌నే మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ ప్రచారంలో భాగంగా వేములకొండ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నో వడిదుడుకులు ఎదురుకొని తిరిగి సొంత పార్టీ బీఆర్ఎస్‌లో చేరిన తరువాత మొదటిసారి ఎమ్మెల్యే పైళ్లను గెలిపించాలని ప్రచారం నిర్వహించేందుకు ముందుగా మత్స్యగిరి లక్ష్మి నర్సింహ స్వామిని దర్శించుకొని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఎంతో అభివృద్ధి గాంచిందని అన్నారు. మరోసారి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచాడని అన్నారు. ఇక్కడున్న కాంగ్రెస్ నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్థానికుడై ఉండి వలిగొండ పట్టణాన్ని, మండలానికి ఏమి చేశాడో చూపించాలని ఏదైనా ఒక్క పని చూపించి ఓట్లు అడగాలని, ఆయనను గెలిపిస్తే స్వలాభం కోసం ఏ పార్టీలో చేరుతాడో ఆయనకే తెలియదని అన్నారు. స్థానికుడికి కాదు అభివృద్ధి పరిప నాయకుడు



మనకు కావాలి ఆ నాయకుడే ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అని, అందుకు మండల ప్రజలంతా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మండలంతో పాటు భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, అందుకు మా వంతు సహకారం, ప్రజల ఆశీర్వాదం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సామ రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రడెడ్డి, కేసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి కొమిరెడ్డి సంజీవరెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీబాలయ్య, ఉపల్‌రెడ్డి, కుసంగి రాములు, ఆకుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా పోచంపల్లిలో బీజేపీ ప్రచార ర్యాలీ

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భువనగిరి నియోజకవర్గంలో గత పది సంవత్సరాల నుంచి శాసనసభ్యులుగా కొనసాగుతున్న పైళ్ల శేఖర్ రెడ్డి అసమర్దత వల్ల భువనగిరి అసెంబ్లీలో అభివృద్ధి శూన్యమని భువనగిరి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు మహిళలతో కలిసి చేపట్టిన భారీ ర్యాలీలో బీజేపీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, యాదాద్రి భువనగిరి ఎన్నికల ఇంచార్జి సోము వీర్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్‌రావులు పాల్గొని బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గూడూరు నారాయణరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పైళ్ల శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి అసెంబ్లీ అభివృద్ధి కుంటుపడిందని, హైదరాబాద్‌కు కూత వేటు దూరంలో ఉండి ఎంతో అభివృద్ధి సాధించాల్సిన భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత మూసి కాలుష్యంతో గ్రామీణ జనతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నారాయణ రెడ్డి చేసిన శేఖర్ రెడ్డి భువనగిరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కట్టించలేక పోయాడని, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరిలో ఐటీ, ఇతర పరిశ్రమలు రాకపోవడం పదేళ్లుగా శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై మౌనం వహించడమేనని అన్నారు. పోచంపల్లి



ప్రజలు తమ ఓటు ద్వారా ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గూడూరు నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భువనగిరి ప్రాంతంఓల ఐటీ హాబ్ ఏర్పాటు చేసి 30వేల ఉద్యోగాలు కల్పిస్తానని, స్వంత నిధులతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని అన్నారు. గతంలో పోచంపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడానికి తేనె కృషి చేశానని అన్నారు. అంతేకాకుండా రుద్రెల్లి పోచంపల్లి బ్రిడ్జి, ఇంద్రియాల, సంగెం బ్రిడ్జిలను కట్టిస్తానని, గెలిచిన 18 నెలల్లో మూసి నది ప్రక్షాళన చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు డోర్నాల సత్యం, మండల అధ్యక్షులు చొక్కరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణా, కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, రంగారెడ్డి, బస్వాలింగం, డబ్బికార్ రమేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో రామాజీపేట గ్రామ ఉపసర్పంచ్ విరవెల్లి చంద్రశేఖర్‌రెడ్డి 2 వార్డు మెంబర్ దయ్యాల లత వెంకటేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అరె యాదగిరి, అరె మధు, కోల కొమురయ్య, కో.ఆప్షన్ సభ్యులు మంచాల విజయలక్ష్మి చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కుండే సిద్ధులు, ఉపాధ్యక్షుడు నరేష్,



యూత్ అధ్యక్షుడు కృష్ణస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సొంత పనులకు వాడుకుంటున్న ప్రజాప్రతినిధులు

### -ప్రభుత్వ ఆదాయానికి గండి

వలిగొండ, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచేందుకు హరితహారంలో నాటిని మొక్కలకు నీరు పోసేందుకు ప్రతి గ్రామపంచాయతీకి ఒక ట్రాక్టర్‌ను కొనుగోలు చేసిన సంగతి ప్రజలకు విధితమే ఆట్రాక్టర్‌ను గ్రామపంచాయతీ పనులకు మాత్రమే ఉపయోగించాలి, కానీ అందుకు భిన్నంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ హరిత హరంలో నాటిన మొక్కలకు నీరు పోసేది పోయి గృహనిర్మాణాలకు, వాడుకోవడం జరుగుతుంది. అదేవిధంగా ట్రాక్టర్‌ను సొంత పనులు చేసుకోనుటకు వాడుకుంటున్న సంబంధిత ప్రభుత్వ అధికారులు మాత్రం ఎమి తెలియనట్లు, నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. అందుకు నిదర్శనం మండలంలోని ముద్దపురంలో బుధవారం వాటర్ ట్యాంకర్‌ను గృహ నిర్మాణానికి వాడుకోవడం ప్రభుత్వ అధికారులు నిద్రమత్తు వీడి ప్రభుత్వం ఆదాయానికి గండి పడకుండా వ్యవహరించి విధులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయబోతున్న ఆశీర్వదించండి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య తొమ్మిదవ తేదీ గురువారం రోజు ఆలేరు మండల కార్యాలయంలో ఎమ్మెల్యేగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. కావున ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అన్ని గ్రామాల ప్రజలు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. గురువారం రోజు మధ్యాహ్నం 12.30 నిమషాలకు ఆలేరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం ర్యాలీ ఉంటుందని, అక్కడ నుండి సాయి బాబా ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడే ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తీన్మార్ మల్లన్న, మిత్రపక్షాలు, సీపీఐ నాయకులు, పలువురు ప్రముఖులు ఈ బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రజలంతా ఈ నామినేషన్ బహిరంగ సభకు హాజరై ఆశీర్వదించాలని కోరారు.

# ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త

ఎన్నికల ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోటిడిపి నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్‌గౌడ్, పట్టణంలోని గోవిందాపురం 8వ వార్డుకు చెందిన 30 కాంగ్రెస్ కుటుంబాలు ఆవార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలన్నారు. దశాబ్దాలుగా జరగని అభి వృద్ధి తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గరుండి చేసి చూపించానన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతం మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి



గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో యాంద్రాతి బాతయ్య, అరుణ , ఎంద్రాతి ధనమ్మ, సుందర్‌రావు, విజయమ్మ, రమేష్, గోపయ్య, గణేష్‌తోపాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కోలపాటి వెంకటేశ్వర్లు, బొడ్డు గోవిందరావు, సంజీవ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న సిపిఎం అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్

నేరేడుచర్లటౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త

ఈనెల 10న హుజూర్‌నగర్ నియోజకవర్గ సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు కోరారు. బుధవారం నేరేడుచర్లలోని అరిబండిభవన్‌లో నిర్వహించిన సిపిఎం పార్టీ పట్టణ, మండల కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రాన్ని 9సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో ప్రజలను మోసం చేసిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, పేదలకు పక్కా గృహాలు కట్టించలేదని, ఇప్పటి వరకు రాష్ట్రంలఒక్క కొత్త రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదన్నారు. దళిత, గిరిజనులకు మూడు ఎకరాల భూమి మూడెకరాల భూమి ఇవ్వకపోగా దళితబంధు పేరుతో దళితులను మోసం చేసిందన్నారు. ప్రజలను మోసం చేయుటకు సంక్షేమ పథకాల పేరుతో ఆర్భాటం చేస్తూ ఓట్లు





అడుగుతున్నారని దుయ్యబట్టారు. బిజెపి మతోన్మాదం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మనువాదాన్ని అమలు జరపడానికి భారత రాజ్యాంగాన్ని మార్చి ఈ దేశం లౌకికత్వానికి తూట్లు పొడవడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, మర్రినాగేశ్వరరావు, కుంకు తిరపతయ్య, ఎడ్ల సైదులు, మీనయ్య, అల్వాల శ్రీధర్, మచ్చ సోమయ్య, చలసాని అప్పారావు, కట్ట మధు, నాగసైదులు,రాణమ్మ, వరలక్ష్మి, రాములమ్మ, కృష్ణవేణి, దేవయ్య, పఠాన్ జానీ, వెంకన్న, కోటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

నేరేడుచర్లటౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని హుజూర్‌నగర్ బిజెపి పార్టీ అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల బూత్ కమిటి అధ్యక్షుల సమావేశానికి కర్నాటక ఎమ్మెల్సీ రవికుమార్‌తో కలిసి హాజరై మాట్లాడారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిజెపి బలంగా ఉందని సర్వేల్లో 21శాతం బిజెపి ఓటుబ్యాంక్ ఉందని, 40శాతానికి పెంచుకుంటే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓటు బ్యాంక్ పెంచేలా ఈ 20రోజులు ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే నాయకులు, కార్యకర్తలు గర్వపడేలా మోడీ సహకారంతో నియోజకవర్గ రూపురేఖలు మార్చి చూపిస్తానని అని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీలతారెడ్డి అన్నారు. కర్నాటక ఎమ్మెల్సీ రవికుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌ను ఓడించేలా బిజెపిని గెలిపించేలా కార్యకర్తలు కష్టపడి పని చేస్తే విజయం మనదే అన్నారు. తెలంగాణలో హంగ్ వస్తే బిజెపి అధికారం చేపడుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధిలో



దూసుకుపోతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో రూ.14వేల కోట్లు మిగులు బడ్జెట్ ఉంటే ఈ 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ ఎన్నికల ఇంఛార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు అంబళ్ల నరేష్, పోకల వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, నర్సింగ్ అంజయ్య, విజయభాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కొణతం నాగిరెడ్డి, కొండా హరీష్ పాల్గొన్నారు.

# ఎక్సైజ్ విస్తృత దాడులు

## - 18 కేసులు నమోదు

## 45 బీర్లు, 180 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ఎక్సైజ్, డిటిఎఫ్ సూర్యాపేట, ఎన్‌ఫోర్స్‌మెంట్ నల్లగొండవారు సంయుక్తంగా నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన వేముల లక్ష్మమ్మ, పెదవీడుకు చెందిన మేకల నాగసోమయ్య, మఠంపల్లికి చెందిన బాణోతు దేవయ్య, సజ్జాపురంకు చెందిన బాణోతు సైదమ్మ, ధారావత్ విజయ, కట్టవారిగూడెంకు చెందిన రావిరాల వెంకటేశ్వర్లు సారాయి విక్రయిస్తుండగా వారినుండి 50 లీటర్ల సారాయిను, అదేవిధంగా భీల్యానాయక్‌తండా కు చెందిన బాణోతునాగు వద్ద నుండి 10 లీటర్ల నాటుసారాతోపాటు హీరో స్ప్లెండర్ వాహనాన్ని సీజ్‌చేసి వీరందరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 180 లిక్కర్



బాటిళ్లు, 45 బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకోడ్ అమలులో ఉండట వల్ల బహిరంగ మద్యం సేవించడం, అక్రమంగా మద్యం తరలించే వారిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తుంటే సమాచారం అందిస్తే దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెంకన్న, దివ్య, జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగయ్య, రవి, నాగరాజు, నరేష్, ప్రవీణ్, నాగమణి, ధనుంజయ్ తదితరులున్నారు.





# కాంగ్రెస్ వస్తుంది ఆరు హామీలు తెస్తుంది

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. పేదల బడుగు వర్గాలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తుందంటూ హుజూర్‌నగర్ పట్టణంలో బుధవారం ఆపార్టీ నాయకులు గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని 205, 207, 21 0, 214, 215, 227, 229 బూత్‌ల పరిధిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నఅవినీతి పాలనపై అన్నివర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు కూడా ఉమ్మడి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో దొంగరి వెంకటేశ్వర్లు, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, ఎడ్ల విజయ్, బచ్చు రామారావు, మామిడి కాశయ్య, మధిర ప్రతాప్‌రెడ్డి, దాసా నాగేశ్వరరావు, సైదామేస్త్రి, దొంతిరెడ్డి సంజీవరెడ్డి, దేవరం వెంకటరెడ్డి, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్రంలో పేద ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాల్టీ పరిధిలోని 11వ వార్డు 227వ బూత్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, అగ్రవర్ణాలల్లో ఉన్న పేదలందరికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను అధికారంలోకి రాగానే ప్రతి ఒక రికీ అందేవిధంగా చూస్తామన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని రానున్నఎన్నికల్లో ఓటర్లు హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలోపట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్,అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కస్తాల శ్రావణ్, పశ్య వెంకటరెడ్డి, పులిచింతల అంజిరెడ్డి, అయిల వెంకన్న, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, ముక్కంటి, సైదామేస్త్రీ, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

మేళ్ళచెరువు నవంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీఏరువాక గణపతి ఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం సందర్భంగా గణపతి స్వామివారికి సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మోసకారి కెసిఆర్‌ను సాగనంపాలి

తిరుమలగిరి 08 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును రాష్ట్రం నుండి సాగనంపాలని తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. బుధవారం మండలంలోని బండ్లపల్లి, గుండెపురి తండా, ఈదులపర్రె తండా, నెల్లిబండ తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, రేషన్ కార్డులు ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూంల ఊసే లేదని గతంలో ఇచ్చిన హామీలన్నింటిని తుంగలో తొక్కారని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయంలో ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ, ఉచిత గ్యాస్ పంపిణీ, సబ్సీడీపై ఎరువుల పంపిణీ, దేశ వ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం, సిమెంట్ రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటును అభివృద్ధి చేశారని అన్నారు. గ్రామపంచాయతీలను ఆర్థికంగా అభివృద్ధి చేశారని అన్నారు.



బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం, వృద్ధ దంపతులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. తుంగతుర్తి స్థానికుడైన నన్ను గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేపాక సాయిబాబా, వెంకన్న, దీనదయాళ్, ఎం.యాదగిరి, బంగారు స్వామి, నాగయ్య, హన్మంతు, అశోక్, సుభాష్‌రెడ్డి, జ్యోతి, శంకర్, దేవేందర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిక

తిరుమలగిరి 08 ప్రభాతవార్త

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఘర్ వాపస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నుండి ఇటీవలే బిఆర్ఎస్ పార్టీలో చేరిన 14వ వార్డు మున్సిపాలిటీ కాంగ్రెస్ నుండి పోటీ చేసిన అభ్యర్థి పత్తేపురం సుమలత సుధాకర్ దంపతులు తిరిగి కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. సుధాకర్ దంపతులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్‌లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి విశ్వేశ్వర్, యువజన కాంగ్రెస్ నాయకులు రాకేష్, రషీద్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

# నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలి

## ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి సాగర్, నవంబరు 08 ప్రభాతవార్త:

నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు అన్నారు. బుధవారం తిరుమలగిరి మండల బూత్ కమిటీ ఇన్‌చార్జిల సన్నాహాక సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్‌ను గెలిపించాలని వారు సూచించారు. ఈ సమావేశంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, రాష్ట్ర నాయకులు కడారి అంజయ్యయాదవ్, ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, జడ్పీటీసీ సూర్యభాష్యనాయక్, రాష్ట్ర ఏబీఎస్ ఉపాధ్యక్షులు బాబురావునాయక్, మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, ఏబీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ భిక్షనాయక్, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ అవుల నాసర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ



సలహాదారులు అల్లిపెద్దిరాజు, మాజీ ఎంపీపీ ఏడుకొండల్, మాజీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి రమణరాజు, పగడాల సైదులుయాదవ్, స్థానిక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శాగం అంజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ ఇన్‌చార్జిలు తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీలోకి చేరికలు

తిరుమలగిరి 08 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన వంద మంది కార్యకర్తలు బుధవారం బిజెపిలో చేరారు. చేరిన వారిలో బండ్లపల్లి మాజీ సర్పంచ్ ఏపూరి పద్మ రామనరసింహస్వామి, కోక ఎల్లయ్య, నరసింహస్వామి, ఖాదర్, లింగయ్య, బాలకృష్ణ తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొమ్ము జోహార్ నామినేషన్

తుంగతుర్తి, నవంబర్ 8 ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యాక్షుడు కొమ్ము జోహార్ ఎమ్మెల్యే అభ ్యర్థిత్వానికి (రెబల్)నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా ఆయన తుంగతుర్తి పట్టణంలో ఈ సందర్భంగా తదానంతరం మాట్లాడుతూ టికెట్ ఎవరికి ఇచ్చిన పార్టీకి కట్టుబడి ఉంటానని అదేవిధంగా మాదిగ సామాజిక వర్గానికి అవకాశం ఇస్తే బాగుంటుందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మిట్టగడుపుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో వ్యక్తి మృతి

తిరుమలగిరి 08 ప్రభాతవార్త



తిరుమలగిరి మార్కెట్ యార్డులో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మృతుడికి సంబంధించిన వ్యక్తులు తెలిపిన వివరాల ప్రకారం నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన ఎస్.కె.షబ్బీర్(35) మూర్చ వ్యాధితో మృతి చెందాడని తెలిపారు. ఇతను చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకొని విక్రయిస్తూ ఉంటాడని తెలిపారు. మార్కెట్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఆసుపత్రికి తరలించారు.

# ఆకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

శాలిగౌరారం 08 ప్రభాతవార్త



ఆకాల వర్షాలకు రైతులు వరి పంట పత్తి పంట తడిసి నష్టపోతున్నారని ప్రభుత్వమే కొను గోలు చేసి క్వింటాల్‌కు బోనస్ ప్రకటించాలని రూ.1000 పత్తికి, రూ.500 వరికి ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు యంపల్ల పురుషోత్తంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. బుధవారం ఆయ న విలేకర్లతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి, పండించి అకాల వర్షానికి పంట తడిసి నష్టపోయారని అన్నారు. తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రాధాన్యమిచ్చి రైతు సంక్షేమానికి కృషి చేసిన పార్టీకే ఓటు వేయాలని ఆ పార్టీనే అధికారంలోకి తీసుకరావాలని ప్రజలు, రైతులను కోరారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

తుంగతుర్తి, నవంబర్ 8 ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బిఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ ్యర్థి డా.గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మట్టపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కొత్తగూడెం గ్రామంలో గడగడపకు బిఆర్ఎస్ ప్రచార కార్యక్రమం చేపట్టి విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాసర్ల ఉప్పలయ్య, మల్లెపాక కర్ణాకర్, మల్లేపాక చంటి, కాసర్ల నరేష్, కామ యాదయ్య, పేర్ల పాపయ్య, ఇరుగు వేణు తదితరులు పాల్గొన్నారు.

# సంగారం గ్రామంలో పశువైద్య శిబిరం

పెద్దవూర, నవంబర్ 8 ప్రభాతవార్త:



మండలంలోని సంగారం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పశువైద్యాధికారుల చంద్రబాబు, సాయికార్తీక్ పశువుల పెంపకంపై పలు సూచనలు చేశారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తుగానే టీకాలు వేయించాలని తెలిపారు. శిబిరంలో 50గేదెలకు, ఆవులకు గర్భకోశ చికిత్సలు చేశారు. దూడలకు నట్టల నివారణ మందులు తాపించారు. ఈకార్యక్రమంలో అనుముల క్లస్టర్ సూపర్‌వైజర్ నడ్డి బాలరాజుయాదవ్, గోపాలమిత్ర లింగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిబ్బంది తిరుమలగిరి 08 ప్రభాతవార్త



తిరుమలగిరి వ్యవసాయ మా ర్కెట్ పరిధిలో గల శ్రీ శ్రీని వాస జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని బు ధవారం ప్రారంభి ంచారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి,కార్యాల య సిబ్బంది, మిల్లు యజమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై అవగాహన

...పికె నిరల్ కట్టి

మర్రిగూడ,8నవంబర్,(ప్రభాతవార్త :

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారెంటీలైన పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని ,ఈ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మునుగోడు అసెంబ్లీ అబ్జర్వర్ పికె.నిరల్ కట్టి అన్నారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభయ హస్తం పథకంపై నాయకులకు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం పూర్తి స్థాయిలో పథకాలను అమలు చేసిందని చెప్పారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీలైన మహాలక్ష్మి పథకం 500ల రూపాయలకు గ్యాస్ సిలిండర్,ఆర్టీసి బస్సు ఉచిత ప్రయాణం ,రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, వృద్ధుల చేయూత వంటి పథకాలను ప్రతి గ్రామంలో ఓటర్లకు తెలియజేయాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకు ప్రతి గ్రామంలో పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.మాధవ రెడ్డి, రామదాసు శ్రీనివాస్, మేతరి యాదయ్య, ముదం నరసింహా గౌడ్, కొర్ర శ్రీనివాస్, వెంకటంపేట బాలయ్య, బేత వెంకటేష్, సిరిపంగి శ్రీనివాస్‌గౌడ్,షరీఫ్, మధు, కొండల్, తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రిక ఆవిష్కరణ

మర్రిగూడ,8నవంబర్,(ప్రభాతవార్త :

ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టిన మాదిగల విశ్వ రూప మహాసభ విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ పిలుపునియ్యారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్క రించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ ఈ నెల 11న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా మాదిగలు తరలిరావాలని కోరారు. దేశ ప్రధాని నరేంద్రమోడి ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.మాదిగల శక్తి, సంకల్ప బలాన్ని చాటుదామని, జాతి చిరకాల ఆకాంక్ష ఎస్సి వర్గీకరణను సాధించు కుందామని ఆయన అన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ, మండల కార్యదర్శి కురంపల్లి అశోక్ మాదిగ, గ్యార గిరిమాదిగ, నర్సింహ మాదిగ, రవిమాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## నేడు మండల సర్వ సభ్య సమావేశం

మర్రిగూడ, 8నవంబర్,(ప్రభాతవార్త :

నేడు మర్రిగూడ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఎంపిపి మెండు మోహన్ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ఆయా శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## మునుగోడులో 12 మంది అభ్యర్థుల నామినేషన్

చండూరు,8నవంబర్,(ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గంలో బుధవారం 12మంది అభ్యర్థులు 15 నామి నేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తరుపున కార్మిక విభాగం అధ్యక్షులు గుర్రం వెంకట్‌రెడ్డి,చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పాటల వెంకన్న నామినేషన్లు దాఖలు చేశారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మాయ మాటలను ప్రజలు నమ్మొద్దు

ఏపి బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్ జి

కోమటిరెడ్డి,కంచర్ల ప్రజలను ఓట్లు అడిగే పరిస్థితి లేదు

బిజెపి నల్లగొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగిని శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ అర్బన్, నవంబర్ 08, (ప్రభాతవార్త):

రాష్ట్రంలో ఏళ్ళ తరబడి పాలించిన కాంగ్రెస్, గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీల మాయమాటలను ప్రజలు నమ్మవద్దని ఆంధ్రప్రదేశ్ బిజెపి ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్‌జి అన్నారు. బుధవారం నల్లగొండ మున్సి పాలిటీ పరిధిలోని 9వ వార్డు సాగం "రోడ్డులో ఉన్న చింతబాయిగూడెం, భాగ్యనగర్, లాలాయిగూడెం నల్లగొండ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మధుకర్‌జి మాట్లా డుతు పేదల పక్షపాతిగా కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో సుపరిపాలన అందిస్తున్న బిజెపికి ఓటు వేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.కరోనా సమయంలో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన నెలకొన్న కానీ దేశంలో నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రజలందరికి ఉచిత వ్యాక్సిన్ అందించి ప్రాణాలు కాపాడిన ఘనత బిజెపిదే అన్నారు. వ్యాక్సీతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ఉచిత రేషన్ వంటివి తీసుకొచ్చి బిజెపిని తెలంగాణలో కూడా ఆదరించాలన్నారు. సుకన్య సమృద్ధి యోజనతో పాటు మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామాల్లో మున్సిపాలిటీలో అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించిందన్నారు. బిజెపి నల్లగొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ,కంచర్ల భూపాల్‌రెడ్డి స్థానికులు కాదని వేరే నియోజకవర్గ నుంచి వచ్చి నల్లగొండను దోచుకునేందుకు ఆరాట పడుతున్నారన్నారు. హైదరాబాద్ రోడ్డు ఒక్కటి వేసి నల్లగొండను అభివృద్ధి చేశామని చెప్పు కోవడం బిఆర్ఎస్ పార్టీ తీరు హాస్యా స్పదంగా ఉందన్నారు. స్థానికుడిగా బిసి వ్యక్తిగా ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్‌జి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరిచారి, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, కౌన్సిలర్లు దాసరి సాయి, వార్డుశక్తి ఇంచార్జి గోపగోని మహేష్, కన్నెబోయిన శంకర్, చేర్యిరాల భాస్కర్, కునుకుంట్ల యాదగిరి, చిన్నాల భాస్కర్, బోడ వంశీ, బత్తుల శ్రీశైలం, జోగు అంజయ్య, పెరిక మునికుమార్, ఆవుల మధు, చర్లపల్లి గణేష్, ఏరుకొండ హరి, గాలి శ్రీనివాస్, అక్కినేపల్లి బలరాం, నరాల శంకర్, సైదులు, దినేష్,యాదగిరి, నరాని శ్యామ్, లోహిత, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు బిజెపిలో చేరికల పర్వం

– కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు షాక్

మునుగోడు నవంబర్ 8 ప్రభాతవార్త



మండల పరిధిలోని కల్వలపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ వంటిపాక జగన్, వార్డు సభ్యులు దాసరి రవి, కొండ శంకర్, కొత్త శంకర్, 20మంది కిష్టాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోయ గాలయ్య, తలారి శంకర్‌లతో పాటు 25 కుటుంబాలు, పులిపల్పుల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు, వడ్డెరగూడానికి చెందిన 10 కుటుంబాలు బుధవారం చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యం లో బిజెపి పార్టీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేదాంతం గోపినాథ్, సురిగి నర్సింహాగౌడ్, కందుల సూర్య ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ దేవాలయ హుండీల లెక్కింపు

**చిట్యాల,నవంబర్ 08, ప్రభాతవార్త:**పట్టణంలోని కనకదుర్గ దేవాలయ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా పరిశీలకులు వెంకటలక్షిన పర్యవేక్షణలో హుండీ లెక్కించారు. మార్చి 29నుండి నవంబర్ 8వ తేది వరకు 4హుండీలద్వారా రూ.1,11,695లు నగదు వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌రావు, సహాయకులు అవిరొండి రమేష్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ, డైరక్టర్లు గంజివెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల, కృష్ణమూర్తి, జిట్ట శేఖర్, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వరకాంతం నర్సిరెడ్డి, కానిస్టేబుల్ సాయికుమార్, మున్సిపల్ బిల్ కలెక్టర్ మామిడాల సాయి లోకేష్, దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది మల్లారెడ్డి, జి.పద్మ,తీగల పార్వతమ్మ, శీలా అనిత, గంగరాజు, గోవింద మిశ్రా చందా నాగరాజు, విజయ, వివేకానందులు ఉన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 8:** అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన విరోజ అనంత గుండెపోటుతో మృతి చెందడంతో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి సంతాపం తెలియజేశారు. ఆయన వెంట సర్పంచ్ బిక్షకంటి లక్ష్మమ్మశీను, కాట్నం నాగరాజుగౌడ్, పగిళ్ల వెంకన్న, గౌరు సాయి నాథ్, జక్కల శ్రీనివాస్, కాట్నం సైదులుగౌడ్, సాయి, సత్యనారాయణ, శంకర్, శివకుమార్, రఘు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద నిఘా పెంచాలి

**కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఎస్‌పి అపూర్వరావు**



**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 8 ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల దృష్ట్యా అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఎస్‌పి అపూర్వరావులు అన్నారు. బుధవారం దామరచర్ల మండలం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన సమీకృత చెక్‌పోస్టును అంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్‌పి రవిశంకర్‌రెడ్డిలతో కలిసి తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉన్న అధికారులు ఇరు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, నగదు సరఫరా కాకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలన్నారు. అనంతరం వాడపల్లి సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగే సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల అధికారులు ఎన్నికల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, భద్రతపై చర్చించారు. అదే విధంగా ఇరు రాష్ట్రాలు ఇంటలిజెన్స్ సమాచారం పరస్పరం పంచుకోవడంతో పాటు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద సమీకృత చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు టెయిల్‌పాండ్ ప్రాజెక్ట్ చెక్ వద్ద పడక్బందీగా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే దాచేపల్లి మండలం పొందుగుల, సాగర్, సత్రశాల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. పరస్పర సహకారంతో అధికారులు సమన్వయంతో వ్యవహరించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, రవాణశాఖాధికారి సురేష్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గత మెంతో చరిత్ర

**ఎందరో రాజకీయ ఉద్దండులేలిన భువనగిరి**









**భువనగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాలలో కాదు దేశ చరిత్రలో కూడా భువనగిరికి ఓ చరిత్ర ఉంది. ఎందరో రాజకీయ ఉద్దండులు భువనగిరి నియోజకవర్గం ప్రజలచే ఎన్నుకోబడి చట్టసభల్లో తన గొంతును ప్రజల పక్షాన వినిపించి ఆర్ధిక, రాజకీయ, సామాజిక, అభివృద్ధి మార్పుల కోసం నిరంతరం కృషి చేసిన మహా నాయకులు ఎందరో వారందరికీ ప్రజాస్వామ్య పరిరక్షణ అభినందనలు. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ భువనగిరి అసెంబ్లీ స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కామ్రేడ్ సాయిధ పోరాటయోధుడు రావి నారాయణరెడ్డి అసెంబ్లీకి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. దేశ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కన్నా ఎక్కువ ఓట్లు సాధించి ఎంపీగా దేశంలోనే రికార్డు సృష్టించాడు. నిజాం నవాబు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు జరిపి తెలంగాణ ప్రజలను నిజాం బానిస సంకెల నుండి విముక్తి చేసిన ప్రజా నాయకుడు భువనగిరి ఎమ్మెల్యేగా సేవలందించారు. 1965లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బలహీన వర్గాల నాయకుడు బాపూజీగా పేరుగాంచిన సామాజిక ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ కాంగ్రెస్ అభ్యర్థిగా రెండు దఫాలుగా భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించి సేవలందించారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర తొలి దేశ ఉద్యమం మొలికెత్తుతున్న సందర్భంలో ఆ ఉద్యమానికి ఊపిరిది నిండు సభలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి జై తెలంగాణ అనే నినాదంతో అసెంబ్లీ నుండి బయటకు వచ్చిన తొలి తెలంగాణ ఉద్యమ నాయకుడు బాపూజీ. ఆయన భువనగిరి నియోజకవర్గంలో వృత్తిపై ఆధారపడి జీవించే చేనేత కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు.తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో సైతం నేటి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సలహాలు, సూచనలు అందజేశారు. 1978 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో సైతం నేటి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సలహాలు, సూచనలు అందజేశారు. 1978 ఎన్నికల్లో కొమ్మిడి నరసింహారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 1983లో తెలుగుదేశం ఖాళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ నాయకత్వంలో పార్టీ గాలి ప్రభజనం సృష్టిస్తుంది. ఎన్టీఆర్ నాయకత్వంలో పార్టీ గాలి ప్రభజనాన్ని సైతం తట్టుకొని 83 ఎన్నికల్లో కొమ్మిడి నరసింహారెడ్డి విజయం సాధించారు. ఇటువంటి అవినీతి మరకలు లేకుండా వివాద రహతుడిగా పేరు గడించి అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నా రెడ్డి వద్ద అత్యంత పలుకుబడి గల ఎమ్మెల్యేగా పేరు సాధించారు.

# జిల్లాలో 24నామినేషన్లు దాఖలు



**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో బుధవారం వివిధ పార్టీల నుండి 24 నామినేషన్లు స్వీకరించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆరెండ్ల జ్యోతి ధర్మసమాజ్ పార్టీ నుండి, పిల్లమర్రి లావణ్య పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి గంగిరెడ్డి కోటిరెడ్డి, ఉపేందర్ తండు, జాజుల శ్రీకాంత్‌లు ఇండిపెండెంట్‌లుగా నామినేషన్లు దాఖలు చేశారు. శ్రీలత చల్ల భారతీయ జనతా పార్టీ నుండి నామినేషన్ వేశారు. కోదాడ నియోజకవర్గంలో బొల్లం మల్లయ్యయాదవ్ బిఆర్ఎస్ పార్టీ నుండి రెండు నామినేషన్లు, పొల్లు లక్ష్మినారాయణ, షేక్ మస్తాన్ ఇండిపెండెంట్‌లుగా నామినేషన్ వేశారు. పిలుట్ల శ్రీనివాస్ బిఎస్‌పి నుండి నామినేషన్ వేయగా సంపంగి అకిల్ సోషల్ జస్టీస్ ఆఫ్ ఇండియా తరపున నామినేషన్ వేశారు. భక్తిపల్ల రామకృష్ణయాదవ్, లింగయ్య ఇండిపెండెంట్‌లుగా నామినేషన్లు వేశారు. సూర్యాపేట నియోజకర్గంలో వట్టే జానయ్య బహుజన సమాజ్ పార్టీ నుండి బండారు నాగరాజు కార్మిక యువ చైతన్య పార్టీ నుండి ఆర్రూరి వెంకటేశ్వర్లు ఇండిపెండెంట్‌గా, వరికుప్పల వెంకన ్న ఎంసిపిఐ(యు) నామినేషన్ వేశారు. చెరుకు కిరణ్‌కుమార్ ధర్మ సమాజ్ పార్టీ నుండి మారం వెంకట్‌రెడ్డి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. వీరకుమారి ధర్మసమాజ్ పార్టీ నుండి నామినేషన్ వేశ్యారు. తుంగతుర్తి నియోజకవర్గంలో జవహార్ కొమ్ము ఇండిపెండెంట్‌గా బైజెరి అనంతయ్య యువ తులసీ పార్టీ నుండి కొంగరి మల్లయ్య ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఎన్నికల నిబంధలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు కోరారు.

# మునగాలలో భారీ వర్షం

**అతలాకుతలం అవుతున్న రైతులు**



**మునగాల, ప్రభాతవార్త :** మునగాల మండల కేంద్రం భారీ వర్షం కారణంగా మండల రైతులు అతలాకుతలానికి గురయ్యారు. వివరాలలోకి వెళితే .. ఖరీఫ్ పంట చివరి కాలంలో పంటలు కోసం ధాన్యం ఆరు బయట పోసిన నేపథ్యంలో అకాల వర్షాల కారణంగా కోసిన ధాన్యం తడిసి ముద్దవుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో పాటు కోత దశలో వర్షం కారణంగా కోతకు ఆటంకం కలగడంతో పాటు వరి నేలకొరిగి పంట కోయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఆరుగాలం పండించిన పంటను అమ్మే క్రమంలో ఈ వర్షాలు రావడం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని బుధవారం భారీ వర్షం కారణంగా రైతులు గందరగోళానికి గురయ్యారు. ఇప్పటికైనా ఈ వర్షం ఇంతటితో పోతే పంటకు చేతికి వచ్చే అవకాశం ఉందన్నారు.



# బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :** తుర్కపల్లి మండలం వెంకటాపూర్, గడీలబాయి గ్రామాల నుండి సుమారు 200ల మంది బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీల నుండి ఆలేరు నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ .. దళిత సీఎంతో పాటు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. పేదలకు డబుల్‌బెడ్ రూం ఇల్లు కట్టిస్తామని పేద ప్రజలను మోసం చేసిన కేసిఆర్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు అని చెప్పి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వాన్ని ఏ ఒక్క పని కాలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కేసిఆర్ కుటుంబం మాత్రం మూడు మంత్రి పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం పేరుతో మూడు లక్షలు ఇస్తామని, ప్రజలను తప్పు దోవ పట్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మండల ఉపాధ్యక్షుడు రాజారాంనాయక్, మాజీ సర్పంచ్ అశోక్ చంద్రహాస్, ఉదయ్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కో.ఆర్డినేటర్ ఐలయ్య, మండల కార్యదర్శి గుంటి మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

